


**మూడు నెలల బియ్యం... ఒకేసారి రేషన్ షాపుల్లోకి**

క్షేత్రస్థాయిలోని అధికారులకు మౌఖిక ఆదేశాలు

16వ పేజీలో..


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 19, మే 2025 16 పేజీలు




## ప్రతి ఎకరాకూ సాగునీరు అందించడమే.. లక్ష్యం

### మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

- రెండు నియోజకవర్గాలను సస్యశ్యామలం చేస్తా
- పనుల జాప్యంపై మంత్రి ఆగ్రహం
- జాన్ పహాడ్ లిఫ్ట్ పనుల్లో పురోగతి లేదు
- పనుల వేగం పెంచాలి
- పనులపై అధికారుల పర్యవేక్షణ పెరగాలి
- ఏజెన్సీ తీరుపై మండిపడ్డ ఉత్తమ్

హుజూర్నగర్ (గరిడేపల్లి), మే 18, ప్రభాతవార్త : కోదాడు, హుజూర్నగర్ నియోజకవర్గంలోని ప్రతి ఎకరాన్ని సాగులోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తంకుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం పాలకీడు మండలంలోని బెట్టే తండ లోని మూసీ నది వద్ద, జాన్ పహాడ్ సమీపంలోని కృష్ణా నది వద్ద నిర్మిస్తున్న ఎత్తిపోతల పథకాల పనులను ఆయన పరిశీలించారు. మొదట పెట్టే తండా సమీపంలోని మూసీ నది వద్ద 33 కోట్ల 83 లక్షలతో నిర్మిస్తున్న ఎత్తిపోతల పథకం నిర్మాణపు పనులను ఆయన పరిశీలించి అధికారులను పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

2 లో..



## అనుమతులు లేని ఆస్పత్రుల్లో.. తనిఖీలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : సూర్యాపేట జిల్లా కేంద్రంలో అనుమతులు లేకుండా ఆసుపత్రుల నిర్వహణ అర్హత లేకుండా వైద్యులుగా చలామణి అవుతున్న సంఘటనలు కొద్దిరోజులుగా వెలుగు చూస్తున్నాయి. చిలికి చిలికి గాలి వానగా మారినట్లు ఈ వ్యవహారం తారాస్థాయికి చేరింది. జిల్లా కేంద్రంలోని చర్చనీయాంశమైన అనుమతులు లేని ఆసుపత్రులు, అర్హత లేని డాక్టర్ల వ్యవహారం రాష్ట్ర రాజధాని హైదరాబాదు వరకు చేరింది.

- 17 ఆసుపత్రులకు నోటీసులు జారీ
- ముగ్గురు డాక్టర్లపై కేసులు నమోదు
- ఇరువురు పోలీసు అధికారులపై కేసులు నమోదు
- ఏళ్ల తరబడి అర్హత లేకుండా డాక్టర్లుగా కొనసాగుతున్న వైనం
- డీఎంహెచ్ఓ కార్యాలయంలో విచారణ చేసిన రాష్ట్ర వైద్య బృందం

### వరుస తనిఖీలు, విచారణలో... వెలుగు చూస్తున్న వాస్తవాలు

రాష్ట్ర వైద్య బృందం సభ్యులు సైతం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో పూర్తిస్థాయి విచారణ జరిపారు. ఆసుపత్రులకు సంబంధించి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ ను అర్హత లేకుండా డాక్టర్లుగా చలామణి అవుతున్న వారి సర్టిఫికెట్లను సైతం పరిశీలించారు. నివేదికలను రాష్ట్ర వైద్యారోగ్య శాఖ అధికారులకు అందజేసేందుకు సిద్ధమయ్యారు.

2 లో..






## అందని పరిహారం

2 లో..

భువనగిరి, ప్రభాతవార్త : ఖజానాల్లో కాసులు లేక చివరకు రైతు బీమా పథకం లోని లబ్ధిదారులకు పరిహారం అందని పరిస్థితి ఈ యాదాద్రి భువనగిరి జిల్లాలో నెలకొన్నది. గుంట భూమి ఉండి పట్టాదారు పాస్ పుస్తకం పొందిన ప్రతి రైతు 57 ఏళ్ల లోపు మరణిస్తే 5 లక్షల రూపాయలు బీమా పరిహారం నామిని ఖాతాలో జమ చేసే ప్రక్రియకు గత ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఆశయం ఎంతో మంచిదే అయినప్పటికీ నిధుల కొరతతో యాదాద్రి భువనగిరి జిల్లాలో అనేకమంది బాధితుల కుటుంబాలు నిత్యం భీమా పరిహారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతూనే ఉన్నారు.

ఇదిలా ఉండగా రైతు బీమా పథకాన్ని 2018 ఆగస్టు 14న అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా రైతుల సంక్షేమ దృష్టిలో పెట్టుకొని ప్రారంభించారు. ఈ పథకం నిలువ నీడలేని అనేక రైతు కుటుంబాలకు ఆపద కాలంలో అండగా నిలుస్తుంది .ఇంతటి ప్రాధాన్యత కలిగిన రైతు బీమా పథకానికి సైతం కాసుల కటకటతో పరిహారం అందని పరిస్థితి జిల్లాలో నెలకొన్నది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 2018 సంవత్సరంలో 99 753 మంది భీమా పథకంలో నమోదు అయితే అందులో 568 మంది చనిపోతే 568 మందికి 28 40 లక్షలు ,2019లో 97 593 మంది రైతులు బీమా లో చేరితే అందులో 563 మంది చనిపోతే 563 మందికి

- రూ.కోట్లలో పేరుకుపోతున్న బకాయిలు
- బాధితులకు తప్పని ఎదురుచూపులు

## అనుమతులు లేని ఆసుపత్రుల్లో తనిఖీలు

(మొదటి పేజీ తరువాయి..)

పలు కోణాలలో జరిపిన తనిఖీలు, విచారణలో ఎన్నో వాస్తవాలు బయటకు వచ్చాయి. ఇప్పటికీ సూర్యాపేట జిల్లా కేంద్రంలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా ఈ వ్యవహారము చర్చనీయాంశమైంది. ఏళ్ల తరబడి అర్హత లేకుండా డాక్టర్లుగా చలామణి అవుతూ ధనార్జన ధ్యేయంగా ఆసుపత్రులను నిర్వహిస్తున్నట్లు పలు దశల్లో నిర్వహించిన విచారణలలో బహిర్గతమైంది. వరుస ఫిర్యాదులతో విచారణల పర్వం కొనసాగుతూ వచ్చింది. తెలంగాణ మెడికల్ కౌన్సిల్, సూర్యాపేట ఐఎంఏ సంయుక్తంగా పట్టణంలో పలు ప్రైవేటు ఆసుపత్రులలో తనిఖీలు నిర్వహించారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ బృందం సభ్యులు జిల్లా కేంద్రంలో తనిఖీలు నిర్వహించగా అనుమతులు లేకుండా ప్రైవేటు ఆసుపత్రులను నిర్వహిస్తున్నారని బహిర్గతం కాక 17 ఆసుపత్రులకు నోటీసులు జారీ చేశారు. అంతేకాకుండా రెండు స్కానింగ్ సెంటర్లను కూడా సీజ్ చేసిన సంగతి తెలిసిందే. తనిఖీలలో శరత్ కార్డియాక్ సెంటర్, ఆపిల్ స్కానింగ్ సెంటర్ లను సీజ్ చేశారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని సాయి గణేష్ ఆసుపత్రి, శ్రీకృష్ణ ఆసుపత్రి నిర్వహిస్తున్న డాక్టర్లు అర్హతలు లేకపోయినా డాక్టర్లుగా చలామణి అవుతున్నట్లు విచారణలో స్పష్టమైంది. సాయి గణేష్ ఆసుపత్రి నడుపుతున్న డాక్టర్ ఎండిగా చలామణి అవుతూ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నడిపిస్తున్నారు. సర్టిఫికెట్ కూడా రెన్యువల్ చేసుకోలేదు. ఈ విషయం మెడికల్ కౌన్సిల్ సభ్యుల తనిఖీల్లో వెలుగు చూసింది. అదేవిధంగా ఆపిల్ స్కాన్ సెంటర్ నిర్వహిస్తున్న డాక్టర్ కూడా నకిలీ సర్టిఫికెట్ సృష్టించి నడుపుతున్నట్లు ఎంక్వైరీలో బయటపడింది. అదేవిధంగా జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో అనుమతులు లేని ఆసుపత్రులు అర్హత లేని వైద్యులు వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నట్లు తనిఖీల్లో తేటతెల్లమైంది. నకిలీ వైద్యుల వ్యవహారం రోజురోజుకు ముదురుతుండడంతో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ కూడా వైద్యశాఖ అధికారులతో సమావేశం నిర్వహించి నివేదికలను తెప్పించుకున్నారు. అంతేకాకుండా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ఐఎం ఏ డాక్టర్లు, సూర్యాపేట ఆర్డీవో ఆధ్వర్యంలో మూడు బృందాలుగా ఏర్పడి క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రులు డయాగ్నస్టిక్ సెంటర్లలో తనిఖీలు చేశారు. కలెక్టర్ ఆదేశాలతో ముమ్మరంగా తనిఖీలు చేపట్టి వాస్తవాలను వెలికి తీశారు. తనిఖీలలో వెల్లడైన అంశాల మేరకు 17 ఆసుపత్రులకు నోటీసులు ఇచ్చి రెండు స్కానింగ్ సెంటర్లను సీజ్ చేశారు. ఆ తర్వాత రాష్ట్ర వైద్య బృందం కూడా జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో తనిఖీలు నిర్వహించింది. అర్హత లేని డాక్టర్ల సర్టిఫికెట్లు, అనుమతి లేని ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్ల డాక్యుమెంట్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. వచ్చిన ఆరోపణలపై పూర్తిస్థాయి విచారణ జరిపారు. నివేదికలను సిద్ధం చేసుకుని హైదరాబాద్ వైద్య ఆరోగ్యశాఖ ఉన్నత అధికారులకు అందజేయనున్నట్లు రాష్ట్ర వైద్య బృందం తెలిపింది. ఇది ఇలా ఉండగా తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు చేసిన విచారణలో సూర్యపేట జిల్లా కేంద్రంలో రెండు ఆసుపత్రులు, రెండు స్కానింగ్ సెంటర్లు అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారని స్పష్టం చేశారు. ఈ మేరకు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు, సూర్యాపేట ఐఎంఏ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా మూడు ఆసుపత్రుల డాక్టర్లపై కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఆపిల్ స్కానింగ్ సెంటర్ డాక్టర్కు బెయిల్ ఇచ్చేందుకు సూర్యాపేట డిఎస్పి పార్థసారథి, పట్టణ సీఐ వీర రాఘవులు లంచం అడిగారని ఒక వ్యక్తి ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయగా డిఎస్పి కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. లంచం అడిగిన విషయం వాస్తవమని తేలడంతో ఇరువురు పోలీసు అధికారులను ఏసీబీ అధికారులు ఏసిబి కోర్టులో హాజరు పరిచిన సంగతి తెలిసిందే. ఇప్పటివరకు జరిగిన పరిణామాలు, తనిఖీలు, విచారణల నేపథ్యంలో జిల్లా కేంద్రంతో పాటు, జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లోని ప్రైవేటు ఆసుపత్రుల నిర్వాహకులు, డాక్టర్లు జాగ్రత్త పడుతున్నారు. వైద్య ఆరోగ్యశాఖ నియమ నిబంధనల ప్రకారము నడపకపోతే కఠిన చర్యలు తప్పవని భావించిన వారు అప్రమత్తమయ్యారు. కలెక్టర్ ఆదేశాలతో వరుస తనిఖీలు నిర్వహించడంతో మరింత జాగ్రత్త పడుతున్నారు. ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన డాక్టర్లు అందుకు భిన్నంగా వ్యవహరిస్తుండడంతో జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ జరుగుతున్న సంఘటనలను చూసి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. పలు రాజకీయ పక్షాల నాయకులు కూడా నకిలీ డాక్టర్లు, అనుమతి లేని ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రోత్సహిస్తున్న అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని రాజకీయ పక్షాల నాయకులు డిమాండ్ చేశారు. ఇప్పటికే పలు దశలలో విచారణ జరిగిన నేపథ్యంలో ఇకముందు ఏమి జరగనుందో వేచి చూస్తున్నారు.

## ప్రతి ఎకరం సాగులోకి తీసుకురావడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి..)

ఆగస్టు నెల వరకు ఈ పథకం పూర్తవుతుందని మంత్రికి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ పథకం పూర్తి అయితే బెట్టే తండా, పాడే తండా, రాఘవాపురం, సజ్జాపురంలోని బడుగు బలహీన వర్గాల రైతులకు చెందిన 2,041 ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందని తెలిపారు. గిరిజనులకు చెందిన 1877 మంది, షెడ్యూల్ కులాలకు చెందిన 34 మంది, బలహీన వర్గాలకు చెందిన 100 మంది, ఇతరులు 97 మంది మొత్తంగా 2,176 మంది రైతులకు చెందిన 2041 ఎకరాలు సాగులోకొస్తాయని తెలిపారు. ఈ పథకం అమలు అయితే ఈ ప్రాంతంలోని పేద రైతాంగానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆయన తెలిపారు. ఈ పథకానికి సంబంధించి భూ సేకరణ పూర్తయిందని వాటికి సంబంధించిన రైతులకు నష్టపరిహారం కూడా చెల్లించడం జరిగింది అని తెలిపారు. ఈ పథకం అమల్లోకి వచ్చి రైతులకు సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులు ఆదేశించారు. అనంతరం జాన్ పహాడ్ సమీపంలోని కృష్ణా నది వద్ద 273 కోట్లతో నిర్మిస్తున్న ఎత్తిపోతల పథకం పనులను ఆయన పరిశీలించారు. ఈ పథకం ద్వారా సుమారు 11 గ్రామాలకు చెందిన పదివేల ఎకరాలకి సాగునీరు అందించే లక్ష్యంతో ఈ పథకాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం నిర్మాణం పనులను ఇప్పటికి రెండుసార్లు పరిశీలించానని, ఇది మూడవ సారి పరిశీలించేందుకు వచ్చానని ఆయన పనుల్లో పురోగతి కనిపించడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏజెన్సీ తీరుపై ఆయన మండిపడ్డారు. అధికారుల పర్యవేక్షణ సక్రమంగా లేదని ఆయన మందలించారు. నిర్మాణపు పనులు వేగవంతం చేయాలని అవసరమైన నిధులను విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పనుల్లో జాప్యం బాగా జరుగుతుందని ఏజెన్సీ నిర్లక్ష్యం కనిపిస్తుందని ఇకనుంచి పథకాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని, అవసరమైతే ఎక్కువ మిషన్లను, కూలీలను పెంచుకొని నవంబర్ నాటికి పూర్తి చేయాలని ఏజెన్సీని ఆదేశించారు. నిర్మాణపు పనుల్లో జాప్యం జరిగిన నిర్లక్ష్యం వహించిన సహించేది లేదన్నారు. ఈ పథకం పూర్తి అయితే జాన్ పాడ్, గుండబోయిన గూడెం, గుండ్లపాడు, అలింగాపూర్, బొత్తల పాలెం, కోమటికుంట, మీగడం పాడు తండా, చెరువు తండా, పాలకవీడు, సజ్జాపురం, నాగిరెడ్డి గూడెం గ్రామాల్లోని పదివేల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. ఈ పథకం పూర్తి అయితే పాలకీడు మండలం సస్యశ్యామలం అవుతుందని ఈ ప్రాంత రైతులందరికీ ఎంతో మేలు జరుగుతుందని ఆ ఉద్దేశంతోనే చరిత్రలో నిలిచే విధంగా ఈ ఎత్తిపోతల పథకాన్ని నిర్మిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ పథకం లో భాగంగా భూసేకరణ చేసి సంబంధిత రైతులకు నష్టపరిహారం కూడా చెల్లించడం జరిగిందని అదనంగా కావలసిన 12 ఎకరాల భూసేకరణ పనులు త్వరితగతిన పూర్తి చేసి రైతులకు నష్టపరిహారం అందించాలని అధికారులకు ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఇరిగేషన్ సి ఈ రమేష్ బాబు, ఎస్ ఈ శివధర్మ తేజ, డి ఈ నవకాంత్, హుజూర్నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, ఏ ఈ సతీష్, పాలకీడు మాజీ ఎంపీపీ గోపాల్, మాజీ సర్పంచి మోతీలాల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుబ్బారావు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు బెల్లంకొండ నరసింహారావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రీమా నాయక్, గరిడేపల్లి మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి తోపాటు పలువురు పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు, కాంట్రాక్టర్ హనుమంతరావు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 15 మంది తహసీల్దార్ల బదిలీలు ఉత్తర్వులు

కొత్తగూడెం మే 18 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విధులు నిర్వహిస్తున్న 15 మంది తహసిల్దార్లను బదిలీలు చేస్తూ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. దమ్మపేట తహసిల్దార్ గా భగవాన్ రెడ్డి అశ్వరావుపేటలో విధులు నిర్వహిస్తున్న కృష్ణ ప్రసాద్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో తాసిల్దారుగా వీరభద్రం నియమించారు సుజాతనగర్ కృష్ణ ప్రసాద్ నువ్వు నియమించారు ఇక్కడ ఇన్చార్జిగా విధులు నిర్వహిస్తున్న శిరీషను బదిలీ చేశారు సుజాతనగర్ లో విధులు నిర్వహిస్తున్న తహసిల్దార్ శిరీష కు బూర్గంపాడు తాసిల్దార్ గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు అక్కడ విధులు నిర్వహిస్తున్న వివేక్ ను బదిలీ చేశారు కరకగూడెం తాసిల్దారుగా జి ప్రతాప్ ను కలెక్టరేట్ ఏవోగా తహసిల్దార్ అనంత రామకృష్ణను బదిలీపై నియమించారు.

ఇప్పటివరకు కలెక్టరేట్ ఏవోగా విధులు నిర్వహించిన రమాదేవిని బదిలీ చేశారు ములకలపల్లి తహసిల్దార్ గా పుల్లారావు నగర్ జగదీశ్వర ప్రసాద్ ను నియమించారు బదిలీ చేస్తూ కలెక్టరేట్లో ఆథరైజ్ ఆఫీసర్గా నియమించారు కలెక్టరేట్లో ఆథరైజ్ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తున్న రాజేంద్రనాథ్ ను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు భద్రాచలంలో విధులు నిర్వహిస్తున్న గనియాను బదిలీ చేస్తూ ములకలపల్లి తాసిల్దార్ గా నియమించారు నరేష్ను మణుగూరు తాసిల్దార్ గా నిర్మించారు అక్కడే తాసిల్దార్ గా నియమించారు గా ఉన్న ముత్తయ్యను అదే మండలానికి తహసిల్దార్ గా నియమించారు వెంటనే విధుల్లో చేరి రిపోర్ట్ చేయాల్సి ఉంటుందని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## పైసలు లేక అందని పరిహారం

(మొదటి పేజీ తరువాయి..)

2815 లక్షలు, 2020 సంవత్సరంలో 1, 01,496 మంది రైతులు రైతు బీమాలో నమోదైతే అందులో 785 మంది చనిపోతే 785 మందికి ఒక్కొక్కరికి ఐదు లక్షల చొప్పున 39 25 లక్షలు, 2021 సంవత్సరంలో 1,10,223 మంది రైతులు బీమా లో నమోదైతే అందులో 598 మంది చనిపోతే 597 మంది బాధితుల కుటుంబాలకు ఒక్కొక్కరికి ఐదు లక్షల చొప్పున 29 85 లక్షలు జమ అయ్యాయి .అదే 2022 సంవత్సరంలో 1,19,612 మంది రైతులు భీమాలో నమోదైతే అందులో 598 మంది చనిపోతే చనిపోయిన 598 మందికి ఒక్కొక్కరికి ఐదు లక్షల చొప్పున 2990 లక్షల రూపాయలు నామిని ఖాతాలో జమ అయ్యాయి. అదే 2023 సంవత్సరంలో 1,31,185 మంది రైతులు రైతు బీమా లో నమోదైతే 641 మంది చనిపోగా అందులో 639 మంది మాత్రమే ఐదు లక్షల చొప్పున 3195 లక్షల నిధులు నామిద ఖాతాలో జమ అయ్యాయి .అదే 2024 సంవత్సరంలో 1,35,869 మంది రైతులు రైతు బీమా లో జమ అయితే అందులో 528 మంది రైతులు చనిపోగా ఇప్పటివరకు కేవలం 365 మందికి మాత్రమే ఐదు లక్షల చొప్పున 1825 లక్షల నిధులు నామిని ఖాతాలో జమ చేసినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇది ఇలా ఉండగా 2018 నుంచి 2024 మధ్యకాలంలో 4281 మంది రైతులుచనిపోతే 4115 మంది రైతులకు ఒక్కొక్కరికి ఐదు లక్షల చొప్పున 20575 లక్షల రూపాయలు నామిని ఖాతాలో జమ చేశారు. ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లాలో చనిపోయిన 166 మంది రైతు కుటుంబాలకు చెందిన నామిని ఖాతాల్లో ఒక్కొక్కరికి ఐదు లక్షల చొప్పున సుమారుగా 8.30 కోట్ల నిధులు జమ కావాల్సి ఉంది. ఏడాది కాలంగా నిధులు జమకు నోచుకోకుండా పోతుండడంతో నిత్యం భీమా పరిహారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న తమ గోస తీర్చే నాదుడే కరువయ్యారని పలువురు లబ్దిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .యాదాద్రి భువనగిరి జిల్లాలో 2018 నుంచి 2024 సంవత్సరాల మధ్యకాలంలో 4281మంది రైతులు చనిపోతే 4115 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ. 5 లక్షల చొప్పున 205.75 కోట్ల నిధులు రైతు కుటుంబాలకు భీమా పరిహారం చెల్లించినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి.మరో 166 రైతు కుటుంబాలకు చెల్లింపులుజరగాల్సి ఉంది.ప్రభుత్వం కొండంత లక్ష్యంతో రైతు భీమా కింద చేయాల్సిన చెల్లింపులు సైతం నిలిచిపోవడంతో బాధితుల కుటుంబాలు నిత్యం ప్రభుత్వకార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరగాల్సి న దుస్థితి దాపురించినాకనికరం చూపే నాథుడే కరువయ్యారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులుస్పందించి రైతు భీమా పథకం కింద పెండింగ్ లో ఉన్న భీమా పరిహారం డబ్బులు చెల్లించి బాధిత కుటుంబాలను అక్కున చేర్చుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉంది.

## మున్నేరు పాలేరుకు లింక్ కెనాల్ కు రూ.162.54కోట్లు విడుదల

### ముఖ్యమంత్రి, ఇరిగేషన్ శాఖ మంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ఖమ్మం మే 18, ప్రభాతవార్త

వృథాగా సముద్రంలోకి వెళ్తున్న మున్నేరు వాగు వరద నీటిని గ్రావిటీ కెనాల్ ద్వారా పాలేరు రిజర్వాయర్ కు మళ్లించడానికి మున్నేరు పాలేరు లింక్ కెనాల్కు రాష్ట్ర ప్రభుత్వం రూ.162.54 కోట్లు విడుదల చేసిందని రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించి జీవో నెంబర్ 98 ని విడుదల చేయడం జరిగిందని తెలిపారు.సముద్రంలోకి పోయే వరద నీటిని రూపాయి ఖర్చు లేకుండా గ్రావిటీ ద్వారా మళ్లించాలన్న ఆలోచన ఈ రాష్ట్రాన్ని పదేళ్లు ఏలిన ప్రభుత్వానికి రాలేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలోని ఇందిరమ్మ ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం వల్ల వృధాగా పోతున్న వరద నీటిలో సుమారు 10 టిఎంసిల వరద నీటిని పాలేరు రిజర్వాయర్ కు మళ్లించవచ్చని తెలిపారు. దీనివల్ల ఈ రిజర్వాయర్ పరిధిలో 2.54 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని ఇందులో ఒక్క పాలేరు నియోజకవర్గంలోనే 1.30 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని తెలిపారు. పాలేరు లింక్ కెనాల్ కు నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అలాగే ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు సూర్యాపేట, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాలకు తాగునీరు, డోర్నకల్ నియోజకవర్గం పరిధిలో పది చెరువులకు సాగునీరు ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతీ ఏటా వర్షాకాలంలో వస్తున్న వరద నీరు వృధా కాకుండా ఒడిసి పట్టాలనే సంకల్పంతో మున్నేరు నుంచి పాలేరుకు లింక్ కెనాల్ ను మంజూరు చేయించుకోవడం జరిగిందని తెలిపారు. నిర్దేశించిన గడువులోగా ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని వెల్లడించారు.

# డబ్బులు ఇవ్వడం లేదని అత్తమామలపై కత్తులతో దాడి

## అక్కడికక్కడే అత్త మృతి

*గుండాల, మే 18 ప్రభాతవార్త:*

తాగిన మైకంలో డబ్బులు అడిగితే ఇవ్వడం లేదని అత్తమామల పైన ఓ అల్లుడు దాష్టికానికి దిగారు. విచక్షణ కోల్పోయి అత్తమామలపై మారణాయుధాలతో దాడి చేశారు .ఈ ఘటనలో అత్త గుజ్జులోత్ జున్ను బాయ్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ప్రాణాపాస్థితిలో ఆసుపత్రిలో మామ చికిత్స పొందుతున్నాడు .ఈ సంఘటన గుండాల మండలం సుద్దాల గ్రామంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్. ఐ జి. సైదులు తెలిపిన వివరాలుప్రకారం జనగామ జిల్లా లింగాల గణపురం మండలం మాణిక్య పురం గ్రామానికి చెందిన గూజులోత్ జున్ను బాయ్ ఆమె భర్త చిన్న రాజయ్యలు సుద్దాల గ్రామంలోని గూడ పృద్వి అనే రైతుకు చెందిన మామిడి తోటను లీజుకి తీసుకొని జీవనం గడుపుతున్నారు. ఆమె అల్లుడైన కాల్వ కనకయ్య పీకలోతు తప్ప తాగి ఎవరు లేని సమయం చూసి అడిగిన డబ్బులు ఇవ్వడం లేదని శనివారం రాత్రి దాడి చేశారని, ఈ దాడిలో అత్త జున్ను బాయ్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా తీవ్రంగా గాయపడ్డ మామ రాజయ్యను మెరుగైన వైద్య సేవల కోసం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు. నిందితుడు ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, అతను ఆచూకీ కోసం గాలిస్తున్నామన్నారు. శవాన్ని పోస్టుమార్టం




నిమిత్తం ఆలేరు సివిల్ ఆసుపత్రికి తరలించారు. .మృతుని కుమార్తె పెంటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. సంఘటన స్థలాన్ని డిసిపి ఆకాంక్ష యాదవ్ , సిఐ శంకర్ గౌడ్ చేరుకొని దర్యాప్తును ప్రారంభించారు.




## ఉపాధి కూలీ మహిళా మృతి..

*... ప్రభాతవార్త నకిరేకల్ మే 18*



నకిరేకల్ మండలం భూముల గ్రామంలో గోళ్ళ పద్మ మృతి చెందిన ఘటన నోముల గ్రామంలో చోటు చేసుకుంది, గత మూడు నాలుగు రోజుల క్రితం అధిక స్థాయిలో ఎండలు తీవ్రంగా ఉండటంతో వడదెబ్బ తగిలి తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో నల్గొండ ప్రభుత్వ దవాఖాన కి తీసుకుని వెళ్ళడం జరిగింది అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది.

## గంగమ్మకు పలువురి నేతల ఘన నివాళులు



*కట్టంగూర్, మే 18, ప్రభాతవార్త*

మండల కేంద్రానికి చెందిన జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ముక్కాముల శేఖర్ యాదవ్ మాతృమూర్తి ముక్కాముల గంగమ్మ అంత్యక్రియలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కడసారి చూసేందుకు పలువురు గ్రామస్తులు, బంధువులు, వివిధ పార్టీల నాయకులు హాజరై ఘనంగా నివాళులర్పించారు. కాగా అంతిమయాత్ర ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు జరిగింది. నివాళులర్పించిన వారిలో నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కటికం సత్తయ్యగౌడ్, డాక్టర్ నలగాటి ప్రసన్నా రాజ్, టిపిసిసి రాష్ట్ర నాయకులు దైద రవీందర్, కొండేటి మల్లయ్య, మాజీ జెడ్పిటిసిలు సుంకరబోయిన నరసింహ, తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు పెద్ది బాలనరసిం హాగౌడ్, బీరెల్లి ప్రసాద్, నల్లమాద సైదులు, వడ్డే ఏసి సైదిరెడ్డి, జీడిపల్లి ఉపేందర్ రెడ్డి, పోగుల నరసింహగౌడ్, రాచకొండ యాదయ్యగౌడ్, పోగుల అంజయ్య, మునుగోటి ఉత్తరయ్య, టిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు ఊట్కూరు ఏడుకొండలు, నాయకులు గుండాల మల్లేష్, మేకల రమేష్, నకిరేకల్ టౌన్ మాజీ అధ్యక్షుడు ఎల్లపు రెడ్డి సైదిరెడ్డి,మేకల జనార్ధన్, తండు సోములు, చెవుగోని శంకర్, మాతంగి యాదయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడి ఇద్దయ్య, మేడి విజయ్ కుమార్, వల్లపు శ్రీనివాస్ రెడ్డి, చెరుకు యాదయ్య, బొజ్జ శ్రీను, నర్సింగ్ సంతు, అంతటి రామకృష్ణ గౌడ్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## జోరుగా నల్లమట్టి రవాణా....



*చింతపల్లి,18మే,ప్రభాతవార్త:*

హైద్రాబాద్,నాగార్జున సాగర్ రాష్ట్ర రహదారిపై గత రెండు రోజులనుండి నల్లమట్టి రవాణా రాత్రి పగలు తేడా లేకుండా జోరుగా సాగుతోంది.దేవరకొండ మండలం పర్వతాలు చెరువు నుండి అనుమతుల పేరుతో తెల్లవారుజామున 5 గంటలనుండి మద్యరాత్రి 3 గంటల వరకు చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడు,గొల్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన ఇటుక బట్టీలకు జోరుగా నల్లమట్టి టిప్పర్లద్వారా తరలిస్తున్నారు.ప్రభుత్వ అనుమతుల ప్రకారం ఉదయం 9గంటలనుంచి సాయంత్రం 5 గంటల వరకే తరలించాలని నిబంధనలు ఉన్నప్పటికీ, మైనింగ్,ఐబి అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా రాత్రి పగలు నల్లమట్టి తరలిపోతుందని పలువురు ఆరోపిస్తున్నారు.పరిమితికి మించి వాహనాలలో నల్లమట్టి తరలిసున్నా,ఆర్టిఏ,పోలీస్ అధికారులు స్పందించకపోవడం శోచనీయం.

## యువత క్రీడలపై దృష్టి పెట్టాలి



*గరిడేపల్లి మే 18 ప్రభాతవార్త :*

క్రీడలతో శారీరిక దారుఢ్యమే కాక మానసిక పరిపక్వత చెందే అవకాశం ఉంటుందని హుజుర్నగర్ సిఐ చరమందరాజు పేర్కొన్నారు. మండలంలోని కీత వారి గూడెం గ్రామంలో కార్తీక్ మెమోరియల్, ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి మెగా క్రికెట్ పోటీలను ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో ఆటల పోటీలు నిర్వహించడం ద్వారా యువకుల మధ్య సత్సంబంధాలు ఏర్పడటమే కాకుండా నలుగురు వ్యక్తుల ఆలోచనలు పంచుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. వేరువేరు గ్రామాల నుంచి పదిమంది యువకులు కలిసి ఆటలు పోటీల్లో పాల్గొనేందుకు రావడం ద్వారా వారి మధ్య మంచి వాతావరణం ఏర్పడటమే కాకుండా నాయకత్వ లక్షణాలు పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. నేటి యువత సెల్ ఫోన్ లో ఆటలాడుతున్నారే తప్ప ప్రత్యక్షంగా ఆటలు ఆడటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యువత సెల్ ఫోన్ లో ఆటలు ఆడకుండా ప్రత్యక్షంగా ఆటల పోటీల్లో పాల్గొనాలని, ప్రతిరోజు ఒక గంట సమయం ఆటలు ఆడేందుకు కేటాయించాలని ఆయన సూచించారు. ఆటలు ఆడటం ద్వారా మానసిక ఉల్లాసమే కాకుండా సృజనాత్మకమైన శక్తి కూడా పెరుగుతుందని దీనిని దృష్టిలో పెట్టుకుని నేటి యువత ఆటలపై ఆసక్తిని పెంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో గరిడేపల్లి ఎస్సై చలి కంటి నరేష్, శిక్షణ ఎస్ఐ సురేష్ రెడ్డి, రాయినిగూడెం సహకార సంఘం చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతకాయల సైదులు తో పాటు క్రీడా నిర్వాహకులు పాల్గొన్నారు.

## పంతంగి టోల్‌గేట్ వద్ద గోవులను అక్రమంగా తరలిస్తున్న వాహనం పట్టివేత



*చౌటుప్పల్, మే 18 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేట్ వద్ద డిసిఎం వాహణంలో అక్రమంగా గోవులను తరలిస్తున్న వాహనాన్ని విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దల్ కార్యకర్తలు పట్టుకుని పోలీసులకు అప్పగించిన సంఘటన ఆదివారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పిఠాపురం సంత నుంచి హైద్రాబాద్‌కు తరలిస్తున్న వాహనాన్ని టోల్‌గేట్ వద్ద పట్టుకున్నారు. డిసిఎం డ్రైవర్ రమావత్ శరత్‌కుమార్, క్లీనర్ దాసరి భగవాన్‌లను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన బాటిలో 16 ఆవులు, 12 ఎద్దులు ఉన్నాయని తెలిపారు. పట్టుబడిన వాటిని జియాగూడ గోశాలకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## మాజీ కౌన్సిలర్ గురవయ్య ఆకస్మిక మృతి

*హుజూర్ నగర్ టౌన్, మే 18, ప్రభాతవార్త :*



హుజూర్ నగర్ పట్టణానికి చెందిన మాజీ పిఏసిఎస్ వైస్ చైర్మన్, తాజా మాజీ కౌన్సిలర్ ఎరగాని గురువయ్య గౌడ్ శనివారం రాత్రి చికిత్స పొందుతూ హైదరాబాదులో ఒక ప్రైవేట్ ఆసుపత్రి లో మృతి చెందారు మూడు రోజుల క్రితం బీపీ పెరిగి బ్రెయిన్ స్ట్రోక్ రాగా మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించి సర్జరీ చేయగా మూడు రోజుల తర్వాత ఆరోగ్య విషమించి చనిపోయినట్లు బంధువులు తెలిపారు. గురువయ్య కు ఇద్దరు కుమారులు కాగా పెద్ద కుమారుడు ఎరగాని నవీన్ ఇటీవల ప్రకటించిన గ్రూప్ వన్ ఫలితాల్లో సెలెక్ట్ అయి పోస్టింగ్ కోసం ఎదురుచూస్తు న్నారు. గురవయ్య అకస్మాత్తుగా మృతి చెందిన పట్ల పలువురు కాంగ్రెస్ ఇతర నాయకులు ఆయన నివాస గృహానికి వెళ్లి పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించా రు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి సి రాష్ట్ర కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీ రు మల్లికార్జున రావు, మాజీ మున్సి పల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, ఎరగాని శ్రీనివాస్ గౌడ్,మాజీ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, మన్సూర్ అలీ, ఐల వెంకన్న గౌడ్, సైదా మేస్త్రి, రామిశెట్టి శ్రీనివాస్, అజీష్ పాషా కోలపూడి యోహాన్, లచ్చుమల్ల నాగేశ్వరరావు గౌడ సంఘ నాయకులు బెల్లంకొండ అమర్, వల్లపుదాసు కృష్ణ గౌడ్, చిరంజీవి,సత్యనారాయణ గౌడ్, బెల్లం కొండ గురవయ్య గౌడ్, ఎరగాని గురవయ్య గౌడ్, మేళ్లచెరువు ము క్కంటి ఇతర పార్టీల నాయకులు పాల్గొన్నారు

## విద్యుత్ ఘాతానికి గురై రెండు ఎద్దులు మృతి

*.నూతనకల్..మే 18 ప్రభాత వార్త.*

.విద్యుత్ ఘాతానికి గురై రెండు ఎద్దులు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని యడవల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది.బాధిత రైతులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం యడవెల్లి లోని ఏనెకుంటలో మేతకు వెళ్లిన మున్న గంగమల్లు, భయ్య గంగయ్య లకు చెందిన చెరొక ఎద్దు ఒక్కసారిగా పొట్లాడుకోవడంతో ప్రమాద వశా త్తు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు తగలడంతో విద్యుత్ ఘాతానికి గురై రెండు ఎద్దులు అక్కడికక్కడే మృతి చెందినట్లు వారు తెలిపారు. వీటి విలువ 1,50,000 రూపాయలు ఉంటుందని ఆర్థికంగా నష్టపోయిన రైతు కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని భాదిత రైతులు ప్రభుత్వాన్ని కోరారు.

## నేడు ఇండస్ట్రీయల్ పార్కును సందర్శించనున్న బ్రిటీష్ రాయబార కార్యాలయ అధికారి

*చౌటుప్పల్, మే 18 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని ఇండస్ట్రీయల్ పార్కును ఈ నెల 19న బ్రిటీష్ రాయబార కార్యాలయం కు చెందిన డిప్యూటీ హై కమిషనర్ పర్యటించనున్నారని రమణి బయో కాంపోస్టికా కంపెనీ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు పరిశ్రమను సందర్శించనున్నారని వారు తెలిపారు.

# వరి కొయ్యలకు నిప్పుతో..పర్యావరణానికి వాటిల్లుతున్న నష్టం

నడిగూడెం, మే 18, ప్రభాతవార్త: వానాకాలం, యాసంగి వ్యవసాయ పనులు ముగియగానే రైతులు వరి కొయ్యలను తగలబెడుతూ ఉంటారు. ఈ పద్దతి కేవలం మన రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా వరి సాగు చేసే పలు రాష్ట్రాల్లో దాదాపు ఇదే పద్దతిని ఉపయోగించడం గమనించవచ్చు. అయితే ఈ విధంగా చెయ్యడం తో పర్యావరణానికి ,మట్టికి తీరని నష్టం వాటిల్లుతుంది. వరి సాగు చేసే హర్యానా , పంజాబ్ ప్రాంతాల్లో ఎక్కువశాతం రైతులు ఈ పద్దతిని పాటించడం ద్వారా ఢిల్లీలో వాయుకాలుష్యం పెరగడానికి ఒక ప్రధాన కారణంగా మారుతుంది. గతంలో వరి గడ్డిని కొడవళ్ల సహాయంతో కోతలు కోసేవారు.గడ్డి అడుగుభాగం వరకు కోసి పశువులకు మేతగా వాడేవారు. అయితే ఇప్పుడు వరి కోత కోసే యంత్రాలు అందుబాటులోకి రావడం మరియు పాడి పశువుల సంఖ్య తగ్గిపోవడం వలన గడ్డి వినియోగం కూడా చాలా వరకు తగ్గిపోయింది. వరి కోత కోసే యంత్రాలు సగం ఎత్తువరకు మాత్రమే గడ్డిని కొస్తాయి. పొలంలో మిగిలిన గడ్డి దున్నే సమయంలో అడ్డుగా ఉంటుందని తగలబెట్టడం జరుగుతుంది. ఇలా చెయ్యడం ద్వారా పర్యావరణ కాలుష్యంతో పాటు, మట్టికి కూడా నష్టం వాటిల్లుతుందని శాస్త్రజ్ఞులు సూచిస్తున్నారు అని నడిగూడెం మండల వ్యవసాయ అధికారి ఆర్ దేవ ప్రసాద్ తెలియజేశారు. పొలంలో మిగిలిన వరి గడ్డిని మరియు కొయ్యలను తగలబెట్టడం ద్వారా, ముందుగా మట్టిలోని తేమ మొత్తం ఆవిరైపోతుంది.

అంతేకాకుండా పంటకు మేలు చేసే ఎన్నో జీవరాసులు కూడా నశిస్తాయి. కొయ్యలను కాల్చడం వలన మట్టి గట్టిపడుతుంది దీనివలన మట్టిని దున్నడం కష్టమవుతుంది. పంట అవశేషాలను కాల్చినప్పుడు ఉత్పన్నమయ్యే పొగ మరియు బూడిద వాతావరణ కాలుష్యం పెరుగుతుంది. పైగా ఈ పద్దతిని ఎక్కువకాలం అనుసరిస్తే భూమిలోని కొన్ని పోషకాలు నశించే అవకాశం కూడా లేకపోలేదు, దీనివలన తరువాతి కాలంలో వేసిన పంట దిగుబడి కూడా తగ్గిపోతుంది.వరి కొయ్యల ద్వారా ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి. ముందుగా వీటి వేర్లు భూమిని పట్టి ఉంచి నీటిని, మరియు ఇతర పోషకాలను పోనివ్వకుండా చేస్తాయి. వేర్లు మట్టిని పట్టి ఉంచడం చేత మట్టి వృథా తగ్గుతుంది. వీటిని భూమిలో కలియదున్నడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. పంట కోత కోసిన తరువాత, ఈ కొయ్యలను మరియు వరి గడ్డిని భూమిలో దున్నకోవాలి, ఇలా చెయ్యడం ద్వారా మొక్కల అవశేషాలు భూమిలో కలిసి మట్టికి అదనపు పోషకాలు అందేలా చేస్తాయి.కొయ్యలు కలియదున్నిన వెంటనే పొటాషియం ఎరువులను కలిపాలి ఇలా చెయ్యడం ద్వారా సేంద్రియ ఎరువుగా మారుతుంది.

వ్యవసాయ నిపుణులు కూడా వరి కొయ్యలను కాల్చకుండా దున్నుకోవడం మంచిదని రైతులకు సూచిస్తున్నారు. కలియదున్నితే భూసారం పెరుగుతుంది, భూమిలోని సూక్ష్మజీవుల సంఖ్య కూడా పెరుగుతుంది, పర్యావరణానికి ఎటువంటి హాని ఉండదు వ్యవసాయ శాఖ అధికారులు అంటున్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలి

మునగాల మే 18 ప్రభాతవార్త: తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ పంచాయతీ మున్సిపల్ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించిన మాదిరిగానే తెలంగాణ పంచాయతీ మున్సిపల్ ఎన్నికల్లోను వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలని వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మునగాల మండలం కలకోవ లో నిర్వహించిన సంఘం మునగాల మండలం ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు అనేక హామీలు ఇచ్చి వికలాంగుల ఓట్లను కొల్లగొట్టి ముఖ్యమంత్రిగా గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి కి తెలంగాణలో 30 లక్షల మంది వికలాంగులు పడుతున్న బాధలు కనిపించకుండా పోవడం బాధాకరమని అన్నారు. తెలంగాణ పంచాయతీ



ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించడంతోపాటు అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చేందుకు వెంటనే ముందుకు రావాలని ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వికలాంగుల పెన్షన్ 6000 కు పెంచడంతోపాటు ఆర్టీసీల వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు. రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా గుర్తించి ప్రత్యేక అధికారులను నియమించాలని రాష్ట్రంలో వికలాంగులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు రాష్ట్రంలో వికలాంగుల అట్రా సిటి చట్టం 2016 సమర్థవంతంగా అమలు చేయాలని ఇందిరమ్మ ఇళ్లలో వికలాంగుల రిజర్వేషన్ అమలు చేయని ప్రభుత్వ అధికారులను ఉద్యోగం నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .సంఘం మునగాల మండల అధ్యక్షులు గోపిరెడ్డి మదనమోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గోగుల శేఖర్ రెడ్డి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు సంఘం సంఘం జిల్లా యువజన విభాగం నాయకులు గుంటి శివకుమార్ జిల్లా ఉపాధ్యక్షులు మున్న మధు యాదవ్ సంఘ మహిళా నాయకురాలు పాల బిందెల శ్వేత తూర్పాటి చిన్న వెంకన్న పెద్ద వెంకన్న భువనగిరి భద్రయ్య బండారు నాగరాజు మద్దెల గోప తదితరులు పాల్గొన్నారు

# సిపిఐ మండల కార్యదర్శిగా కడియాల

గరిడేపల్లి,మే18, ప్రభాతవార్త: సిపిఐ మండల కార్యదర్శిగా గానుగ బండ గ్రామానికి చెందిన కడియాల అప్పయ్య ను మండల సహాయ కార్యదర్శిగా పోటు పూర్ణచంద్ర రావు తో పాటు మరో ఏడుగురిని నూతన కార్యవర్గ సభ్యులుగా18 మందితో నూతన కౌన్సి ల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు ఆదివారం విలేకరుల సమావేశంలో తెలిపారు.



గానుబండ గ్రామంలో శనివారం మండల మహాసభలో వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. తనపై నమ్మకంతో మండల కార్యదర్శిగా ఎన్నుకున్న మండలంలోని పార్టీ శ్రేణులు జిల్లా రాష్ట్ర పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.పేద మధ్యతరగతి మండల ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తానని వారన్నారు.ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సెక్రటరీ, అసిస్టెంట్ సెక్రెటరీలను,సిపిఐ జిల్లా సమితి సభ్యులు త్రిపురం సుధాకర్ రెడ్డి,గానుబండ గ్రామ సిపిఐ సెక్రెటరీ పోకల ఆంజనేయులు,సహాయ సెక్రటరీ షేక్ పీర్ సాహెబ్,ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు పంగ సైదులు,మేండే లింగరాజు,వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు తాళ్ల తిరపయ్య రేడపొంగు సైదులు తదితరులు అభినందనలు తెలిపారు

# వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

మునగాల మే 18 ప్రభాతవార్త: వాహనదారులు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని ఎస్సై ప్రవీణ్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డ్రైవింగ్ చేసే సమయంలో ఇంటివద్ద కుటుంబ సభ్యులు తమ కోసం ఎదురుచూస్తారని గుర్తుంచుకుని ముందుకు సాగాలని తెలిపారు.



వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను తప్పకుండా పాటించాలని అన్నారు. మద్యం సేవించి, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసి తమ విలువైన ప్రాణాలను తీసుకోవద్దన్నారు.ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని,కారు నడిపేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, వాహనాల ను నడిపే ప్రతి ఒక్కరూ అన్ని ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండి మద్యం సేవించకుండా రహదారి భద్రతా నియమాలు పాటించాలని సూచించారు.వాహనదారులు చేసే చిన్న చిన్న తప్పిదాలు వారి జీవితాలను తలకిందులు చేస్తాయన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనల తో బాధ్యతగా నడుచుకోవాలన్నారు.

# సభ్యుల సహకారంతో లయన్స్ క్లబ్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దా

**- లయన్స్ క్లబ్ చైర్మన్ బెల్లంకొండ ఆంజనేయులు**

తల్లాడ, మే 18, ప్రభాతవార్త: లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో తల్లాడ లయన్స్ క్లబ్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడం జరిగిందని లయన్స్ క్లబ్ చైర్మన్ బెల్లంకొండ ఆంజనేయులు తెలిపారు. ఏడాది కాలం నుండి తాను చేస్తున్న కార్యక్రమాలకు రెండు ఇంటర్నేషనల్ అవార్డులు, ఓ సారి ఉత్తమ లయన్స్ క్లబ్ అవార్డు దక్కడం ద్వారా లయన్స్ క్లబ్‌కు గుర్తింపు లభించిందన్నారు. గర్భిణీ మహిళలకు శ్రీమంతాలు, అంగన్‌వాడీ సెంటర్లో చదువుకుంటున్న చిన్నారులకు అన్నప్రాశన కార్యక్రమాలు, నిరుపేద మహిళలకు, వితంతువులకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు.తల్లాడ మండలంలోని అన్ని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలకు నోట్ బుక్స్, పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సమయంలో అల్పాహార విందుకు ఆర్థికంగా సహకరించామని తెలిపారు. అలాగే 200 మందికి ఆర్టీసిలో బస్‌పాస్‌లకు నగదు చెల్లించడం జరిగిందని, తనకు ఏడాది పాటు సహకరించిన లయన్స్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కోదాడ




# వెబ్ సైట్ లో ఇంటర్ హాల్ టికెట్లు

నడిగూడెం, మే 18, ప్రభాతవార్త: ఇంటర్మీడియట్ సప్లమెంటరీ అడ్వాన్స్ పరీక్షలు ఈనెల 22 నుంచి ప్రారంభం కానున్నాయి. సూర్యాపేట జిల్లాలో 21 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. 8600 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఈ నేపథ్యంలో ఇంటర్మీడియట్ హాల్ టికెట్స్ ను ఇంటర్ బోర్డు వెబ్సైట్లో ఉంచారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు వెబ్సైట్ నుండి హాల్ టికెట్స్ ను డౌన్లోడ్ చేసుకోవచ్చు. పరీక్షల నిర్వహణ కు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు ఇంటర్ బోర్డు అధికారులు టైం టేబుల్ విడుదల చేశారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు వేసవి సెలవుల్లో ప్రత్యేక తరగతులను నిర్వహించారు. విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేశారు.

# పని దినాల తగ్గింపుతో ఆందోళన

నడిగూడెం, మే 18, ప్రభాతవార్త: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి పని దినాలను కేంద్ర ప్రభుత్వము తగ్గించడంతో కూలీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకం కింద వేసవిలో మూడు నెలల పాటు కూలీలకు ఉపాధి కలిగింది. రోజువారి పులి గరిష్టంగా 260 రూపాయలు చెల్లించేవారు. పని దినాలు తగ్గించడంతో కూలి పైకము తక్కువగా వస్తుందని తాము తీవ్రంగా నష్టపోతున్నామని కూలీలు అంటున్నారు. ప్రస్తుతము గ్రామాల్లో రహదారులు గ్రామపంచాయతీ భవనాలు పశువుల పాకలు పాఠశాలల్లో పాఠశాలల చేపల కుంటలు పండ్ల తోటలు సెంపకం చెక్ డ్యాములు నిర్మాణము తదితర పనులు జరుగుతున్నాయి. పని దినాలు తగ్గించడంతో పనులపై ప్రభావం పడుతుంది. 202526 సంవత్సరానికి గాను 32.92 లక్షలు పని దినాలు కేటాయించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరము 24 .05 లక్షల పని దినాలను జిల్లా వ్యాప్తంగా తగ్గినట్లు అధికారులు పేర్కొన్నారు. దీంతో కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తగ్గించిన పని దినాలను పెంచాలని పలు రాజకీయ పక్షాల నాయకులు ఆందోళనలు చేపట్టారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. అయినప్పటికీ తగ్గించిన పని దినాలు పెంచకపోవడంతో కూలీలు ఆర్థికంగా నష్టపోతున్నారు.

# కొనసాగుతున్న వేసవి క్రీడా శిబిరం



నడిగూడెం, మే 18, ప్రభాతవార్త: స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వేసవి క్రీడా శిబిరం కొనసాగుతుంది. ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి సూచనల మేరకు ఈనెల 1న క్రీడా శిబిరం ప్రారంభించారు. కబడ్డీ, కోకో క్రీడల్లో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. వేసవిలో విద్యార్థులు ఖాళీగా ఉండకుండా క్రీడల్లో నైపుణ్యాలను పెంపొందించేందుకు గాను ప్రభుత్వము నిర్ణయం తీసుకోగా వేసవి క్రీడా శిబిరాలను నిర్వహిస్తున్నారు. మండలంలో 50 మంది విద్యార్థులు నిత్యం శిబిరానికి హాజరై కబడ్డీ, కోకో క్రీడల్లో శిక్షణ తీసుకుంటున్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడు పల్లపు నాగేశ్వరరావు రోజు ఉదయము, సాయంత్రం వేళల్లో విద్యార్థులకు క్రీడల్లో నైపుణ్యాలు పెంపొందేలా శిక్షణ ఇస్తున్నారు. విద్యార్థులు కూడా క్రమం తప్పకుండా శిక్షణలో పాల్గొని క్రీడా నైపుణ్యాలను పెంచుకుంటున్నారు.

# ఈనెల ఆఖరి వరకు సిపిఐ గ్రామశాఖల మహాసభలు పూర్తి చేయాలి

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి**

*రామన్నపేట మే18 ప్రభాతవార్త*

మండలంలో ఉన్న సిపిఐ పార్టీ అన్ని శాఖల మహాసభలను పూర్తి చేసుకోవాలని, తర్వాత మండల, జిల్లా మహాసభలను నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఆదివారం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న ప్రజాసమస్యలను గుర్తించి వాటి పరిష్కారం దిశగా కృషి చేయాలని, గ్రామాల్లో స్థానికంగా ప్రజాప్రతినిధులు లేక చిన్న సమస్యలకు కూడ మండల కేంద్రానికి వెళ్లాల్సిన పరిస్థితి వస్తోందని గుర్తు చేశారు. వెంటనే ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని,ప్రజలకు ప్రజాప్రతినిధులు అందుబాటులో ఉంటె ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అమలు అయ్యేలా ఉంటాయని చెప్పారు .ప్రభుత్వానికి సమస్యలు ఎన్ని ఉన్నా స్థానిక సంస్థల ఎన్నికలు తక్షణమే నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ



మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ్మా, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్, భగవంత, పట్టణ కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, నర్సింహ్మా చారి, జగన్నాథం, ఊట్కూరి కృష్ణ, రామచంద్రం, మల్లేషం తదితరులు పాల్గొన్నారు ..

# పాసుపుస్తకాలు జారీ చేయాలి

*భువనగిరి రూరల్ మే 18 ప్రభాతవార్త*

:భువనగిరి మండలం హన్మాపురం గ్రామంలోని సర్వేనెంబర్ 87లని 15 ఎకరాల 12 గుంటల ప్రభుత్వ భూమిని సేద్యం చేసుకుంటున్న దళిత కుటుంబాలకు వెంటనే పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం హన్మామాపురం గ్రామంలోని సర్వేనెంబర్ 87లో సేద్యం చేసుకుంటున్న ప్రభుత్వ భూములను రైతులతో కలిసి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ గత 70, 80 సంవత్సరాలుగా దళితులు ప్రభుత్వ భూమిని సేద్యం చేసుకొని బతుకు తున్నారని, నాటినుండి నేటి వరకు అనేకమార్లు ప్రభుత్వానికి పట్టా సర్టిఫికెట్ల కోసం దరఖాస్తులు పెట్టుకొని ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ పట్టా సర్టిఫికెట్లు ఇవ్వలేదని ఇప్పటికైనా అధికారులు



స్పందించి పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలోజియంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ్మా, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, రైతులు రాజు, మూడుగుల బాల్ నర్సింహ, బండారి ఉప్పలయ్య, సింగారం బిక్షపతి, మూడుగుల ఉప్పలయ్య, సింగారం జహంగీర్ , మూడుగుల పరమేష్ , బండారి ప్రభాకర్ , మూడుగుల మహేష్ , మూడదుగుల లింగం తదితరులు పాల్గొన్నారు.

# బాక్స్ క్రికెట్ ప్రారంభించిన గోలి పింగల్ రెడ్డి

*బీబీనగర్, మే 18 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో నెల్లుట్ల రాజశేఖర్ ఏర్పాటు చేసిన బాక్స్ క్రికెట్ ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు మాల్లాగారి శ్రీనివాస్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాక్స్ క్రికెట్ యువతకు ఎంతో ఉపయోగపడుతుందని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బెండె ప్రవీణ్, నెల్లుట్ల సుధాకర్, యండి అగ్సర్,రాళ్ళబండి వెంకటేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్, సోమ శివ కుమార్, రొడ్డ శ్రీనివాస్, అంజి, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉచిత శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

*అడ్డగూడూరు, మే 18 ప్రభాత వార్త:*

విద్యార్థులకు ఉపాధి నైపుణ్యాలను పెంచే లక్ష్యంతో యు ఎన్ ఎక్స్ టి సంస్థ ఆధ్వర్యంలో అందించే శిక్షణ, ఉద్యోగ అవకాశాన్ని మండల పరిధిలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గురుకుల ప్రిన్సిపాల్ బిజీనా చౌదరి ఆదివారం ప్రకటనలో తెలిపారు.గురుకుల పాఠశాలలో 30 రోజులపాటు ఆయా రంగాలలో శిక్షణ ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసి 18 నుంచి 25 సంవత్సరాల లోపు విద్యార్థులు అర్హులన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో మెరుగైన అవకాశాలు పొందేందుకు ఈ శిక్షణ దోహదం చేస్తుందన్నారు. ఆసక్తి కలవారు 30వ తేదీ లోపు 9704550275 నెంబర్ కు తమ యొక్క వివరాలను పంపాలని కోరారు.


# రఘుపాల్ గారి పార్థీవదేహాన్ని ఎయిమ్స్ కు అప్పగింత

*బీబీనగర్, మే 18 ప్రభాతవార్త:*



సిపిఎం సీనియర్ నాయకులు జి రఘుపాల్ పార్థివ దేహాన్ని ఆదివారం బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రి కి సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, ఆయన కుటుంబ సభ్యులు అప్పగించారు. ఈ సందర్భంగా బీవీ రాఘవులు మాట్లాడుతూ జి. రఘుపాల్ గారు తన చిన్న వయసు నుండే కమ్యూనిస్టు పార్టీకి ఆకర్షితుడై పని చేస్తూ ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, సిపిఎం హైదరాబాద్ నగర కార్యదర్శిగా మూడు దఫాలు బాధ్యతలు నిర్వహించారన్నారు. వయసు మీద పడినా ప్రజల యొక్క సమస్యలపై ఎంత దూరమైనా వెళ్లి పనిచేసేవారని అన్నారు. తన యొక్క నిరాడంబరమైన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయంగా ఉంటుందని అన్నారు. రఘుపాల్ గారు ఏ ఆశయ సాధన కోసం జీవితాంతం ఎర్రజెండా పట్టుకొని పనిచేశారో వారి ఆశయ సాధన కోసం ఎర్రజెండా శ్రేణులు పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, ఎండి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, స్కైలాబ్ బాబు, మోకు కనకారెడ్డి, సిపిఎం సీనియర్ నాయకులు జి రాములు, ఏం శ్రీనివాస్ రెడ్డి, బుచ్చిరెడ్డి, సోమయ్య, జిల్లా నాయకులు పాలడుగు నాగార్జున, కల్లూరి మల్లేశం, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, దయ్యాల నరసింహ, సిరిపంగి స్వామి, ఈర్లపల్లి ముత్యాలు, లావుడియా రాజు, నాయకులు కందాడి దేవేందర్ రెడ్డి ఓవల్దాస్ సతీష్, హరికృష్ణ, బొల్లెపల్లి కుమార్, ఏదునూరి మల్లేశం, బూడిద గోపి తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి వార్త



# గోవర్ధన్ కుటుంబానికి గ్రామస్తుల ఆర్థిక సహాయం

*రామన్నపేట, మే18 ప్రభాతవార్త*



మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన తుంగ గోవర్ధన్ ఆకస్మిక మృతి సమాచారం సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న ఓ ప్రజలు ఏకతాటి పైకి వచ్చి తమకు తోచిన సహాయాన్ని చేశారు. ఈ విధంగా పొగైన లక్ష డెబై వేల మూడు వందల రూపాయలను ఆదివారం గోవర్ధన్ దశదినకర్మ రోజు గ్రామ పెద్దలు వారి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు రాపోలు నరసింహ, పున్న జగన్మోహన్, అప్పం రామేశ్వరంలు మాట్లాడుతూ గోవర్ధన్ పిల్లల భవిష్యత్తు కోసం అండగా ఉంటామని, బాధిత కుటుంబాన్ని ఆదుకునే ప్రయత్నం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపోలు రమేష్ అడ్వకేట్ సుక్క శ్రవణ్ మాజీ ఉపసర్పంచ్ పున్న వెంకటేశం, గంజి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

### ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటా గరిక ఫౌండేషన్ వ్యవస్థాపకులు గరిక సత్యనారాయణ

*రామన్నపేట మే18 ప్రభాతవాప్తేదవారికి,*



ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటూ అన్ని సహాయ సహకారాలు తన వంతుగా అందిస్తానని గరిక ఫౌండేషన్ వ్యవస్థాపకులు గరిక సత్యనారాయణ తెలిపారు. పట్టణ కేంద్రానికి చెందిన వనం లలిత అనారోగ్యంతో మృతి చెందారు. స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలియజేయగా ఆదివారం ఆయన లలిత మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండదండగా ఉంటానని హామీ ఇచ్చారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి నాజర్, బొద్దు సురేందర్రావు,పట్టణ అధ్యక్షులు ఎండి జమ్మీరుద్దీన్,ఎండి అక్రమ్, వహీద్,పెద్ద బోయిన మని,వనం చంద్రశేఖర్, కోట సుధాకర్,గొలుసుల ప్రసాద్, కొమ్ము శేఖర్, లెంకల ప్రవీణ్,కొమ్ము శేఖర్, పల్లపు రవి, గట్టు నవీన్, లవణం సాయి, తదితరులు పాల్గొని సంతాపం వ్యక్తం చేశారు.

# భూ భారతి అవగాన సదస్సును జయప్రదం చేయాలి



**గట్టుప్పల్,18మే,ప్రభాతవార్త:** ఈ నెల 19న గట్టుప్పల్‌లో నిర్వహించే భూ భారతి అవగాన సదస్సును జయప్రదం చేయాలని రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. ఆదివారం చండూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2020, సెప్టెంబర్ 9న తాత్కాలికంగా టిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి చట్టాన్ని ఆర్డినెన్స్ రూపంలో తీసుకువచ్చిందని, ఆదే సంవత్సరం సెప్టెంబర్ 19న అమలులోకి వచ్చిందని గుర్తు చేశారు. ఈ చట్టం భూ సమస్యలు పరిష్కరిస్తుందని చెప్పినా, ఇందులో ఉన్న లోపాల వల్ల లక్షల మంది పాస్ పుస్తకాలకోసం కోర్టు చుట్టూ తిరుగుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల భూ సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. కాగా ఈ చట్టంలో లోతుగా విశ్లేషిస్తే మరిన్ని మార్పులు చేయాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తుందని, రైతుల సమస్యలు సమర్థవంతంగా పరిష్కరించకపోతే, ధరణిలానే విఫల చట్టంగా మిగిలిపోతుందని హెచ్చరించారు. ఈ నెల 19న గట్టుప్పల్‌లో నిర్వహించే భూ భారతి అవగాన సదస్సుకు రైతులు, కూలీలు, కార్మికులు, మేధావులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో రైతుసంఘం నాయకుడు సారంపల్లి మల్లారెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనుంజయ, ఎఫ్ఎస్‌సిఎస్ డైరెక్టర్ అచ్చిన శ్రీనివాస్, సిఐటియు నాయకులు పగిళ్ల శ్రీనివాస్, రైతుసంఘం నాయకులు బండారి కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దగోని యాదయ్య సేవలు మరువలేనివి



**గట్టుప్పల్,18మే,ప్రభాతవార్త:** కామ్రేడ్ పెద్దగోని యాదయ్య సేవలు మరువలేనివని సిపిఐ గట్టుప్పల్ మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్ అన్నారు. ఆదివారం మండలంలోని ఎస్‌వీ ఫంక్షన్‌హాల్‌లో కామ్రేడ్ పెద్దగోని యాదయ్య స్మృతి సభను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ కామ్రేడ్ పెద్దగోని యాదయ్య అనేక ఉధ్యమాలు, పోరాటాల్లో పాల్గొని ఎర్రజెండా నినాదాన్ని ముందుకు తీసుకెళ్లిన గొప్ప నాయకుడన్నారు. గట్టుప్పల మండల అభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేసిన యాదయ్య సేవలు మరువలేనివన్నారు. యాదయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, ఆయన జీవితంనుండి స్ఫూర్తిగా తీసుకోవాలని నేతలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాకారుల ఆటపాట అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సిపిఐ గట్టుప్పల్ పట్టణ కార్యదర్శి కారింగు శీను, తెలంగాణ ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు బుడిగెపాక జగన్, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు దొంతగోని పెద్దలు, భీమగాని రణదీప్, కానుగుల మహేష్, కాటపాక శంకర్, రాపోలు సత్తయ్య, పెద్దగోని రామకృష్ణ, హనుమల్ల లక్ష్మయ్య, ఖందాల ముత్యం, రావుల లక్ష్మయ్య, వల్లపు పెంటయ్య, కట్ట ధర్మయ్య, పెద్దగోని యాదయ్య భార్య శంకరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మూడేళ్ల నుంచి రాని ఉపాధి హామీ కూలి డబ్బులు

**- పేరుకు మాత్రమే ఉపాధి హామీ గ్రామసభలు**
**-ఫీల్డ్ అసిస్టెంట్లు ఏపీవో సొమ్ము చేసుకుంటున్న వైనం**





**ప్రభాతవార్త కేతేపల్లి మే 18** నామమాత్రంగా ఉపాధి హామీ గ్రామ సభలు నిర్వహించి ఫీల్డ్ అసిస్టెంట్లు ఏపీవో సొమ్ము చేసుకుంటున్నారని నల్లగొండ జిల్లా కేతపల్లి మండలంలోని ఉపాధి హామీ కూలీలు ఆరోపిస్తున్నారు, నల్లగొండ జిల్లా కేతపల్లి మండలంలో 14వ విడత ఉపాధి హామీ సామాజిక తనిఖీ జరిగింది, ఒక్కొక్క గ్రామంలో 600 నుండి 1700 జాబ్ కార్డులు ఉండగా, గ్రామ సభలకు మాత్రం 10 మంది ఉపాధి కూలీలు కూడా గ్రామ సభకు హాజరు కాకపోవడంతో అధికారుల నిరక్ష్యాన్లికి నిదర్శనంగా ఉందని మండలంలో సర్వత్ర విమర్శలు డ్రామా అధికారులపై వెలువెత్తుతున్నాయి, కూలీలను సమన్వయపరిచి గ్రామసభకు కూలీలను తీసుకురావడంలో స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ పూర్తిగా విఫలమైనట్టుగా ప్రజలు ఆరోపిస్తున్నారు, ఉపాధి హామీ పనికి పోతే గత మూడు సంవత్సరాల నుండి ఉపాధి కూలీ డబ్బులు రావడంలేదని ఉపాధి కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇట్టి డబ్బులు జిల్లా డ్వామా పిడి ఇప్పించాలని దీనికి కారణమైన బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు, ఫీల్డ్ అసిస్టెంట్ లకు అనుకూలంగా ఉన్న కుటుంబ సభ్యులను బంధువులను శ్రేయోభిలాషులను పిలిచి గ్రామసభల్లో కూర్చో బెట్టి వారికి అనుకూలమైన తప్పుడు సమాచారం అధికారులకు ఇప్పించుకుంటున్నారు, ఉపాధి కూలీలు గ్రామసభల వద్దకు వస్తే, ఫీల్డ్ అసిస్టెంట్ ల అక్రమాలు అరాచకాలు ప్రభుత్వ సోము దుర్వినియోగం బయట పెడతారని, సమస్యలు ఉన్న ఉపాధి కూలీలను గ్రామసభల వద్దకు రానివ్వకుండా, ఫీల్డ్ అసిస్టెంట్లు అడ్డుకుంటున్నారని, గ్రామసభ రోజు ఉపాధి పనికి పోవాలని కూలీలపై ఒత్తిడి తెచ్చి ఉపాధి పనికి కూలీలను పంపించి, కూలీల సమస్యలు సామాజిక తనిఖీ బృందానికి చెప్పుకోకుండా నోరుమూయిస్తున్నారు ఫీల్డ్ అసిస్టెంట్ల దారికి ఎలాంటి అడ్డు లేకుండా చేసుకుంటున్నారని ఉపాధి కూలీలు తెలిపారు, కేతపల్లి మండలంలో సామాజిక తనిఖీ చేసిన డి ఆర్ పి లను మీడియా వివరణ కోరగా ముఖం చాటేశారు. సామాజిక తనిఖీ సమయంలో ఎస్ ఆర్ పి పూర్తిస్థాయిలో పనిచేయలేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి, అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని ఉపాధి హామీ కూలీలు కోరుకుంటున్నారు.

# సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం



**చిట్యాల రూరల్, మే 18, ప్రభాతవార్త** :చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన చిట్టిపోలు ప్రశాంతి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందింది. వైద్యానికి సంబంధించిన ఆసుపత్రి బిల్లులతో ఆపార్టీ జిల్లా నాయకులు కంచర్ల వెంకట్ రెడ్డి ద్వారా సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ఆమెకు సీఎం సహాయనిధి రూ. 69వేలు మంజూరు కాగా ఆదివారం అందుకు సంబంధించిన చెక్కును ఆపార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్న గౌడ్ పార్టీ శ్రేణులతో కలిసి లబ్ధిదారురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్యం చేయించుకోలేని పేదలకు సీఎంఆర్ఎఫ్ వరంగా మారిందని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి ఒక్కరు ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శిరస్సు ఇద్దయ్య, బోయపల్లి స్వామి, దేవరకొండ అనంతచారి, మాజీ ఉప సర్పంచులు రుద్రారపు శ్రీను, ఆవుల రమేష్, నాయకులు మామిడి నగేష్, చుక్క గణేష్, రొండి వెంకన్న, రుద్రారపు లక్ష్మణ్, దేశపాక శ్రవణ్, కొండ వెంకన్న, మెట్టు పరమేష్, మామిడి ప్రశాంత్, బక్కతట్ల యాదయ్య, చొల్లేటి సాయిరాం, కొత్త నాగరాజు, వరికుప్పల ఎల్లయ్య, లోడె రమేష్, దేవరకొండ సుదర్శన్, మామిడి స్వామి, ఈరమల్ల దయాకర్, మామిడి నాగరాజు, రుద్రారపు చందు, రొండి ఎట్టయ్య, గండికోటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు



**మునుగోడు, మే 18 ప్రభాత వార్త** మ్తండల పరిధిలోని చీకటిమామిడి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కీర్తిశేషులు రామసహాయం శేఖర్ రెడ్డి లలిత దంపతుల పెద్ద కుమారుడు హేమంత్ కుమార్ రెడ్డి వివాహం నాగలక్ష్మి మ్మతో ఆదివారం మిర్యాలగూడలోని ఏఆర్సీ గార్డెన్‌లో వైభవంగా నిర్వహించారు. ఈ శుభకార్యానికి రామసహాయం శేఖర్ రెడ్డి అభిమానులు, కుటుంబ బంధువులు, రాజకీయ నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహ వేడుక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో బేగంపేట సిఐ ఏరుకొండ సీతయ్య, యువజన కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి, మాధగోని యాద య్య, ఏరుకొండ అంజయ్య, జాల వెంకన్న, తాటికొండ సైదులు, జీడిమడ్ల బాబు, ఏరుకొండ శ్రీనివాస్, దేశరాజు వెంకటేశ్వర్లు, జీడిమడ్ల జలంధర్, గండు లక్ష్మయ్య, పాలకూరి అంజయ్య, ఎండి అన్వర్, తీర్పారి ఆంజనే యులు, పాలకూరి శేఖర్, పాలకూరి నరసింహ, కొమ్మునేని పద్మారావు, ఎస్.కె హుస్సేన్, ఎరుకొండ వెంకన్న, ఎస్.కె అక్బర్ ఉన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



**చింతపల్లి,18మే,ప్రభాతవార్త:** గ్రామస్థాయిలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బలోపేతానికి కృషి చేయాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గడియ గౌరారం గ్రామంలో గ్రామశాఖ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై యువత ఉధ్యమించాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్టు తెలిపారు. గ్రామస్థాయిలో నెలకొన్న సమస్యల పరిష్కారం కొరకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. అనంతరం గ్రామశాఖ కార్యదర్శిగా బాద మల్లేష్, సహాయ కార్యదర్శిగా జక్కుల లింగం, నారిమళ్ల క్రిస్టఫర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పోలె వెంకటయ్య, సహాయ కార్యదర్శి ఉజ్జిని అంజల్‌రావు, జక్కుల సత్తయ్య, వరికుప్పల రామకృష్ణ, జక్కుల మల్లేష్, రాములు, పాపయ్య,

## రోడ్డుపై నడవాలంటే భయపడుతున్న కాలనీ వాసులు.



ప్రభాతవార్త కేతేపల్లి మే 18

నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం కేంద్రంలోని ఆరో వార్డు గత నెల రోజుల నుండి డ్రైనేజీ కాలువలో చెత్తాచెదారం నిండిపోవడంతో వచ్చే మురికి నీరు సీసీ రోడ్డుపై నడవాలంటే ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు,ఈ డ్రైనేజీ పారిశుద్ధం ఈగలు దోమలతో కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్నారు, ఈ డ్రైనేజీ పారిశుద్ధం చేయకపోవడంతో ఈగలు దోమలతో కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు,బురదమయం అవుతున్నది, ఎన్నిసార్లు గ్రామపంచాయతీ వారికి చెప్పిన పట్టించుకునే నాధుడే లేదని కాలనీ ప్రజలు వాపోతున్నారు, తక్షణమే అధికారులు స్పందించి డ్రైనేజీ మురికి కాలువ చెత్తాచెదారం తొలగించాలని గ్రామపంచాయతీ సిబ్బందిపై అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుచున్నారు.

## దైవభక్తిని కలిగి ఉండాలి చిరుమర్తి

కట్టంగూర్, మే 18, ప్రభాతవార్త




ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగి ఉండాలని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో నిర్వహించిన ముత్యాలమ్మ తల్లి పండగకు ఆయన హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా చిరుమర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్, మాజీ సర్పంచ్ పనస సైదులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను మాజీ సర్పంచ్ పనస సైదులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

## శేఖర్ కుటుంబాన్ని పరామర్శించిన చిరుమర్తి

కట్టంగూర్, మే 18, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు ముక్కాముల శేఖర్ యాదవ్ మాతృమూర్తి ముక్కాముల గంగమ్మ మృతి చెందడంతో ఆదివారం నకిరికల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి గంగమ్మ మృతదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, పెద్ది బాలనరసింహా గౌడ్, బీరెల్లి ప్రసాద్, నల్లమాద సైదులు, వడ్డే ఏసి సైదిరెడ్డి, జీడిపల్లి ఉపేందర్ రెడ్డి, పోగుల నరసింహాగౌడ్, రాచకొండ యాదయ్య గౌడ్, పోగుల అంజయ్య, మునుగోటి ఉత్తరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల నూతన కార్యవర్గం

కట్టంగూర్, మే 18, ప్రభాతవార్త

బిజెపి కట్టంగూరు మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నీలం నాగరాజు గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రధాన కార్యదర్శులుగా బసవోజు వినోద్ కుమార్ (కట్టంగూర్), ఊట్కూరి చిరంజీవి (ఎర్రసానిగూడెం), అయిత గోని శివగౌడ్ (కట్టంగూర్), మండల ఉపాధ్యక్షులుగా నర్సింగ్ సుధాకర్ గౌడ్ (అయిటిపాముల), జడిగల వీరస్వామి (దుగినవెల్లి), పందుల యాదయ్య (మునుకుంట్ల), చెరుకు నాగరాజు (కట్టంగూర్)లను నియమించినట్లు తెలిపారు. అదేవిధంగా మండల కార్యదర్శులుగా అనంతుల శంకర్ (ఐటిపాముల), పులకరం నాగరాజు (ఎరసానిగూడెం), దండంపెల్లి పద్మ (నారగూడెం), తెలు ప్రశాంత్( చెరువు అన్నారం), కోశాధికారిగా తెలు శోభ (గర్ల బాయిగూడెం)లను నియమించినట్లు తెలిపారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా నూతన కార్యవర్గం పనిచేయాలని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు నీలం నాగరాజు గౌడ్ సూచించారు.

## చిన్నారులను ఆశీర్వదించిన చిరుమర్తి



కట్టంగూర్, మే 18, ప్రభాతవార్త

కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన నిమ్మనగోటి రమేష్ అనితల కుమార్తె కుమారుడి నూతన పట్టు వస్త్రలంకరణ మహోత్సవానికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాలనరసింహా గౌడ్, బీరెల్లి ప్రసాద్, నల్లమాద సైదులు, వడ్డే ఏసి సైదిరెడ్డి, పోగుల అంజయ్య, అంతటి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన విచారణ గురువుగా బాలశౌరి



...ప్రభాత వార్త కేతేపల్లి మే 18

నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం కేతేపల్లి గ్రామ చర్చి జపమాల నందు నూతన గురువు విచారణ గురువు గురు శ్రీ దిబ్బపత్తిని బాలశౌరి పూల మాలతో శాలువాతో కేతేపల్లి గ్రామ ప్రజలు ఘనంగా సత్కరించారు, చర్చి ఫాదర్ తిప్పపత్తిని బాలశౌరి మాట్లాడుతూ కేతేపల్లి గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు, త్వరలో చర్చి పనులు పూర్తి చేస్తానని అన్నారు, నేను కేతేపల్లి కి రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు, నాకు బాధ్యతలు అప్పజెప్పిన విచారణ గురువు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, త్వరలో చర్చికి సంబంధించిన పనులు తొందరలో పూర్తి చేస్తానని అన్నారు, నాకు సహకరించిన క్రైస్తవులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మాదాను బాలస్వామి, పనల ఆరోగ్యయ్య, మాదాను విజయకుమార్, ఆర్లగడ్డ అమర్ కుమార్, కాకుమాను విజయ్ కుమార్, పోలిశెట్టి విజయ్ కుమార్, గంగారపు శౌరి, క్రైస్తవదళ సభ్యులు, గ్రామ క్రైస్తవులు, నాయకులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## షటిల్ బస్సులను ఆపడం సమంజసం కాదు

చిట్యాల, మే 18, ప్రభాతవార్త

హైదరాబాద్ నుండి చిట్యాల వరకు నడుస్తున్న షటిల్ బస్సులను నల్గొండ జిల్లా ఆర్టీసీ అధికారులు ఆపడం సమంజసం కాదని డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ అన్నారు. షటిల్ బస్సులను ఆర్టీసీ అధికారులు ఆపి ఇబ్బంది పెట్టిన విషయం తెలుసుకొని ఆయన ఎమ్మెల్యే వేముల వీరేశం దృష్టికి తీసుకెళ్లారు, ఎమ్మెల్యే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తీసుకురాగా నల్గొండ రీజనల్ మేనేజర్ తో మాట్లాడి షటిల్ బస్సులు యధా విధంగా నడిపేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా దేవదాస్ ఎమ్మెల్యే, మంత్రి, ఎంపీలకు కృతజ్ఞతలు తెలిపారు.




## క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ను ఆవిష్కరించిన విపుల్



ప్రభాతవార్త నకిరేకల్ మే 17

నకిరేకల్ లోజూన్ మొదటి తారీకున న జరగబోయే నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశం జన్మదినం సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గ యువ నాయకులు వేముల విపుల్ కుమార్ ఆధ్వర్యంలో ఈనెల 20వ తారీకున నకిరేకల్ పట్టణంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి వేములస్ వాలీబాల్ ,కబడ్డీ,క్రికెట్ టోర్న మెంట్ సంబంధించిన పోస్టర్ ను అవిష్కరించిన,తెలంగాణ రాష్ట్ర బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య,నకిరేకల్ మున్సిపాలిటీ వైచెర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్, మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య శ్రీనివాస్, వార్డ్ కౌన్సిలర్ ఘర్షకోటి,స్థానిక కౌన్సిలర్లు, నాయకులు లింగాల వెంకన్న, పన్నాల రాఘవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న లిటిల్ సోల్జర్స్

నకిరేకల్ .ప్రభాతవార్త .మే 18



భూదాన్ పోచంపల్లికి చెందినచేరాల హిందూజా(20) లివర్ ఇన్ఫెక్షన్, కామెర్ల తో బాధపడుతుంది. నల్గొండ ఒక ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది. తండ్రి లక్ష్మి నారాయణ 2 సం.ల క్రితం మరణించాడు. నిరుపేద కుటుంబం. వైద్యానికి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని నకిరేకల్ కి చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ వారు ఆదివారం పాప చికిత్స పొందుతున్న హాస్పిటల్ వెళ్లి తల్లి మహేశ్వరి కి రూ.15,200 అందించి మానవత్వం చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మదేవర నరేష్, కర్నాటి నరేష్, బొజ్జ అనిల్ పాల్గొన్నారు. ఆ కుటుంబం లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ కు ధన్యవాదాలు తెలిపింది. లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ మేము కొందరం ఒక గ్రూప్ గా ఏర్పడి ప్రతి నెల 200 రూపాయలు జమ చేస్తూ వచ్చిన డబ్బులతో ఇలా ఆపదలో ఉన్న కుటుంబాన్ని ఆదుకుంటున్నామని తెలిపారు

## చంద్రం కి కీర్తి రత్న పురస్కారం

చిట్యాల, మే 18, ప్రభాతవార్త



చిట్యాల పట్టణానికి చెందిన తాదూరు చంద్రం కుపెద్దపల్లి జిల్లా మందని లోని శ్రీ గౌతమేశ్వర సాహితీ సేవా సంస్థ కీర్తి రత్న పురస్కారం అందజేశారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో శాలువా తో సత్కరించి జ్ఞాపకం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రం మాట్లాడుతూ తన సేవలను గుర్తించిన గౌతమేశ్వర సాహితీ సేవా సంస్థ బాధ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# నిడమానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అగ్ని ప్రమాదం

నిడమానూరు ప్రభాత వార్త మే 18

నిడమానూరు మండలకేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లో శని వారం అర్ధరాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించింది. ప్రమాదంలో పి హెచ్ సిలో ని స్టోర్ రూమ్ లో ఉంచిన మెడిసిన్, పాత రికార్డులు, పాతవి ర్ మిషన్ కాలిపోయాయి. ఆస్పత్రి భవనంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో మందుల స్టోర్ రూమ్ లో ఒక్క సారిగా భారీ మంటలు చెల రేగాయి. విషయం తెలుసు కున్న స్టాఫ్ వెంటనే అగ్ని మాపక, విద్యుత్, పోలీస్ శాఖ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను ఆర్పివేయడం భారీ నష్టాన్ని నివరించగాలిగారు. కాగా ప్రమాదం లో పి హెచ్చి స్టోర్ రూమ్ లో ఉన్న పలు రకాల సిరప్ లు, పాత రికార్డ్స్, పాతవిఆర్ మిషన్, ఫర్నిచర్ పూర్తిగా కాలిపోయాయి. బిల్డింగ్ గోడలకు పగులు వచ్చాయి. పైకప్పు పూర్తిగా దెబ్బ తిన్నది. కాగా ఆదివారం ప్రమాద సంఘటన స్థలాన్ని మిర్యాలగూడ డిప్యూటీ డిఎంహెచ్వో రవి సందర్శించారు. ఈ సందర్భంగా



ఆయన అగ్నిప్రమాదం నష్టాన్ని డాక్టర్ అరవింద్ తో కలిసి సిబ్బందితో కలిసి పరిశీలించి మీటింగ్ ఏర్పాటు చేసి అంచనా వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రఫీ, రమ్య, జలీల్ పాషా, సోమయ్య హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధిలో కలిసికట్టుగా ఉండాలి

## ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

హాలియా, ప్రభాతవార్త, మే 18:



గుడి నిర్మాణంలో కలిసికట్టుగా పనిచేసిన చల్మారెడ్డి గూడెం గ్రామస్తులు గ్రామాభివృద్ధిలో కూడా కలిసికట్టుగా ఉండాలని సాగ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి అన్నారు. ఆదివారం గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టినటువంటి రామాలయ విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంత మంచి రాతి ఆలయం నిర్మించిన గ్రామ ప్రజలను, పెద్దలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పార్టీలకు కులాలకు అతీతంగా ముందుకు రావాలని చల్మా రెడ్డి గూడెం అభివృద్ధిలో అందరూ కూడా ఇదే విధంగా పాల్గొని సహకరించాలన్నారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు జై వీర్ రెడ్డిని శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అనుముల మండలం పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి, మాజీ జెడ్పిటిసి రావుల చినబిక్షం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రావుల శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపిటిసి రావుల రాంబాబు యాదవ్ , నల్గొండ జిల్లా మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గౌని రాజా రమేష్ యాదవ్, హజారి గూడెం మాజీ సర్పంచ్ కుంటి గొర్ల శ్రీనివాస్ యాదవ్, చేగొండి కృష్ణ యాదవ్, రామాలయ భక్తులు గ్రామ ప్రజలు మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఆలయంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాజీ ఎంపీ బడుగుల: బుసిరెడ్డి అనుముల మండలం చల్మారెడ్డి గూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయ విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి లు ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం వారిని ఆలయ కమిటీ నిర్వాహకులు శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అల్లిపెద్దిరాజు యాదవ్, పెద్దవూర తాజా మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, హాలియా పట్టణ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి,పెద్దలు రావుల చిన్న బిక్షం యాదవ్, రావుల రాంబాబు యాదవ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి, చేగొండి కృష్ణ,మాజీ హజారి గూడెం ఉప సర్పంచ్ జలీల్,సెంట్రల్ రైల్వే కబడ్డీ కోచ్ కందుల అయ్యప్ప రెడ్డి, వికారాబాద్ సిఐ అర్కపల్లి ఆంజనేయులు, కొట్టాల శీను, మధు చారి,ఐతరాజు భరత్, రావుల విజయేందర్, రావుల రాంబాబు, నల్గా సాగర్ బి.ఆర్.యస్ పార్టీ మండల అధికార ప్రతినిధి చేగొండి కృష్ణ, రావుల నరేష్ స్వామి,నడ్డి కొండల్,జె.కోటయ్య,వి.సతీష్,రావుల రాజు, మధు,భరత్ మాజీ సర్పంచ్ జ్యోతి రామకృష్ణ నాయక్, కొడుమూరు వెంకటరెడ్డి, చామల మధుసూదన్ రెడ్డి,షేక్ అబ్దుల్ కరీం,గజ్జల శివారెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి,పోలోజు రమేష్ చారి, అనుముల కోటేష్, ఇస్రం లింగస్వామి, వెంకన్న యాదవ్, సైదయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీళ్లు అందక అల్లాడుతున్న గ్రామ ప్రజలు

మిర్యాలగూడ మే 18:

వేసవికాలంలో గ్రామాల్లో త్రాగునీరు ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు కలెక్టర్ అనేకసార్లు ఆదేశాలు జారీ చేశారు. నల్లగొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్లు గ్రామంలో గత 2 నెలలుగా మిషన్ భగీరథ త్రాగునీళ్లు రావడంలేదని గ్రామానికి చెందిన మెరుగు జానీ పంచాయతీ కార్యదర్శి కి ఏప్రిల్ 28వ తారీఖు నాడు వినతి పత్రం అందించి సమస్య పరిష్కరించాలని కోరిన ఫలితం లేకపోవడంతో ఎంపీడీవో ను సంప్రదించి మిషన్ భగీరథ త్రాగునీరు సమస్యను పరిష్కరించాలని దృష్టికి తీసుకువెళ్లిన గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు.పక్క బజారుకు వెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడ్డది...త్రాగునీటి అంతర్గత సరఫరాలో ఉన్న సమస్యను పరిష్కరించి ఉన్నతాధికారులు కలెక్టర్ వెంటనే స్పందించి మిషన్ భగీరథ నీళ్లు అందించాలని నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.రహదారి పై అక్రమ నిర్మాణాలు:ఆమనగల్లు గ్రామంలోని ఎస్సీ కాలనీలో 10 ఫీట్లు సీసీ రోడ్డు నిర్మిస్తే నాలుగు ఫీట్ల వరకు సీసీ రోడ్డుపై అక్రమంగా ప్రహరి గోడ,మెట్లు నిర్మించి కాలనీ , బజారు వాసుల వెహికల్స్ వెళ్లకుండా ఇబ్బందులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారనిగ్రామపంచాయతీ కార్యదర్శి కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా స్థానికుడు మెరుగు జానీ మాట్లాడుతూ ఎండ్ల తరబడి వినియోగించిన బజారు సిమెంట్ రహదారిని ఆక్రమించి నిర్మాణం చెసి స్థానికంగా నడిచి వెళ్లే వారికి, వాహనదారులకు ఇబ్బందులు కలుగుతుందన్నారు.కార్యదర్శి స్పందించకపోవడంతో మండల ఎంపీఓ,ఎంపీడీవో, డి.ఎల్.పి.ఓ అధికారులకు సమాచారం ఇచ్చిన ఎటువంటి ఫలితం లేకపోయింది...సంబంధిత అధికారులు స్పందించి అక్రమంగా నిర్మించిన నిర్మాణాన్ని తొలగించాలని కోరారు. నెలలు గడుస్తున్నా అధికారులు స్పందించకపోవడంతో సోమవారం నాడు కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.







## నూతన వధూవరులను ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి

పెద్దవూర మే 18 ప్రభాతవార్త



మండలంలోని పర్వేదుల గ్రామానికి చెందిన వేముల వెంకటేశ్వర్లు వెంకటమ్మ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులు శివ అంజలిలను బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆశీర్వదించారు.వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, అనుముల మాజీ వైస్ యంపిపి, తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి,నుంకిశాల తండా మాజీ సర్పంచ్ జ్యోతి రామకృష్ణ నాయక్, కొడుమూరు వెంకటరెడ్డి,చామల మధుసూదన్ రెడ్డి,అబ్దుల్ కరీం, గజ్జల శివారెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి,వల్లెపు వెంకటేశ్వర్లు, పోలోజు రమేష్ చారి,ఇస్రం లింగస్వామి,వైడిఆర్, బిసిఆర్ అధ్యక్షుడు గడ్డం సజ్జన్, పాశం శ్రీనివాస రెడ్డి, వెంకన్న యాదవ్, పర్వేదుల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వేములపల్లి తాసిల్దారుగా నూతల హేమలత

.వేములపల్లి, మే 18ప్రభాత వార్త:

గతంలో వేములపల్లి మండల తహసిల్దారుగా పనిచేసినటువంటి పుష్పలత నల్లగొండ జిల్లా కలెక్టరేట్ కు బదిలీ కావడంతో, ఆమె స్థానములో వే వ ు ల ప ల్లి తాసిల్దారుగా హేమ లత నల్లగొండ జిల్లా కలెక్టరేట్ నుంచి వేములపల్లి తాసిల్దార్ బా ధ్య త లు చేపట్టారు. ఈ సం దర్భ ంగా ఆమె మాట్లాడుతూ, ప్రభ ుత్వ రికార్డులను పరిశీలించి వాస్తవంగా ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి భూమాత కార్యక్రమం ద్వారా అర్హులైన వారందరికీ తమ తమ భూములు పట్టాలు చేయించుకోగలరని ఆమె కోరారు.వేములపల్లి తాసిల్దారుగా శనివారం బహు నూతల హేమలత బాధ్యతలు చేపట్టారు. గతంలో వేములపల్లి మండల తహసిల్దారుగా పనిచేసినటువంటి పుష్పలత నల్లగొండ జిల్లా కలెక్టరేట్ కు బదిలీ కావడంతో, ఆమె స్థానములో వేములపల్లి తాసిల్దారుగా హేమలత నల్లగొండ జిల్లా కలెక్టరేట్ నుంచి వేములపల్లి తాసిల్దార్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ రికార్డులను పరిశీలించి వాస్తవంగా ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి భూమాత కార్యక్రమం ద్వారా అర్హులైన వారందరికీ తమ తమ భూములు పట్టాలు చేయించుకోగలరని ఆమె కోరారు



## రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని

# వెంటనే మిల్లులకు తరలించాలి

**-కొనుగోలు కేంద్రాలలో లారీల కొరత లేకుండా చూడాలి**

**-జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

*భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :*

లారీల యాజమాన్యులతో మాట్లాడి లారీల కొరత లేకుండా తక్షణమే సంబంధిత కొనుగోలు కేంద్రాలలో లారీలు ఏర్పాటు



చేయాలని,రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కాంటాలు సరిపడ ఉన్నాయా , తెచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేస్తున్నారా లేదా అని అధికారులను అడిగి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలుసుకున్నారు. లారీ, ఓవర్ లారీలను పంపడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



ఆదివారం పోచంపల్లి మండలంలో కలెక్టర్ పర్యటించి జూలూరు పి . ఏ సి.ఎస్ కొనుగోలు కేంద్రాన్ని, పోచంపల్లి మండల కేంద్రంలోని పి. ఏ సి ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, శివారెడ్డి గూడెం లోని పి ఏ సి ఎస్ , ఐ.కె.పి ధాన్యం కొనుగోలు కేంద్రాలను, దంతూరు గ్రామంలోని పి . ఏ . సి .ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి నిర్వహణ తీరును ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు.రైతులు పంచించిన ధాన్యాన్ని ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కొనుగోలు చేసిన ధాన్యం ఎట్టి పరిస్థితుల్లోనూ కేంద్రాల్లో ఉంటానికి వీలులేదని వెంటనే తరలించాలని కలెక్టర్ అధికారుల ఆదేశించారు. లారీల కొరత లేకుండా సంబంధిత యాజమానులతో మాట్లాడి తక్షణమే కొనుగోలు కేంద్రాలకు లారీలు ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించారు.అదేవిధంగా రైతుల ధాన్యం తడిసిపోకుండా ముందస్తుగా టార్పాలిన్స్ ఏర్పాటు చేయాలన్నారు. ప్యాడి క్లీనర్ ల తో ధాన్యాన్ని శుభ్రపరిచి నాణ్యత గల ధాన్యాన్ని విక్రయించాలని రైతులకు సూచించారు . రైతు కొనుగోలు కేంద్రానికి తెచ్చిన ధాన్యం తేమశాతాన్ని పరిశీలించాలని, సదరు రైతు



వివరాలతో రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు.కొనుగోలు కేంద్రాలలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా రైతులను కూడా అప్రమత్తం చేయాలన్నారు. ధాన్యం కొనుగోల ప్రక్రియ వేగవంతంగా ఉండాలని సూచించారు.కలెక్టర్ వెంట అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రం సిబ్బంది రైతులు తదితరులు ఉన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం



*నార్కట్పల్లి ప్రభాతవార్త మే 18*

ఇటీవల బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన బొప్పని మారయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తో వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులదృష్ట అతని కూతురైన బొప్పని సైదమ్మ పదవ తరగతి (200506) బ్యాచ్ కు చెందిన స్నేహితులు 20,000/ రూపాయలను అందజేసి వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని కలిగించారు. తోటి పూర్వ విద్యార్థుల దాతృత్వం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బొడిగె స్వామి గౌడ్, రామోజు నాగ చారి, బింగి శ్రీనివాస్, నల్లబోతు శంకర్, పూలగోని శేఖర్, రాసమళ్ల శ్రవణ్, సోమనబోయిన శ్రీనివాస్,పల్లె శివ శంకర్, చిరుమర్తి యుగేందర్, చిరుమర్తి వెంకన్న, సోమనబోయిన నాగరాజు, గంజి లక్షి ్మ, సంగిశెట్టి సమీక్ష, సోమనబోయిన కవిత, శ్రీరామోజు కవిత (ఖమ్మం ), చెరుకుపల్లి రమేష్,ముంతా అనిత, గోపగోని కిరణ్, గోపగోని మహేష్, రాష్ట్ర ప్రశాంత్ రెడ్డి, యాస ప్రవీణ్ రెడ్డి, కోమటిరెడ్డి పార్వతమ్మ,తదితరులు పాల్గొన్నారు

## చిన్నారులను ఆశీర్వదించిన సురేందర్‌రెడ్డి

*చండూరు,18మే,ప్రభాతవార్త:*



చండూరు మున్సిపాలిటీ పరిధిలోని టిసిఎస్ కన్వెన్షన్ హాల్లో ఆదివారం భవాని మీ సేవ నిర్వాహకులు జూలూరు వెంకటేశం, పవిత్ర కుమార్తె,కుమారుడికి నూతన పట్టువస్త్రాలంకరణ వేడుక నిర్వహించారు.ఈ వేడుకకు తెలంగాణ ఉధ్యమాకారుడు కళ్లెం సురేందర్‌రెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.అదేవిదంగా బిజెపి చండూరు మండల పార్టీ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు,నల్ల కృష్ణ,పాలకూరి శ్రీనివాసులు,బోయపల్లి వీరేశం,మధు, గుండ్రెడ్డి యాదగిరి రెడ్డిలు పాల్గొన్నారు.

## రాములును పరామర్శించిన చిరుమర్తి



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 18*

నార్కెట్‌పల్లి మండలం యెల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన సూర రాములు అనారోగ్యంతో నల్గొండ ఐకాన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు.విషయం తెలుసుకున్న మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ఆదివారం ఆస్పత్రికి వెళ్ళి ఆయనను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట మార్కెట్ కమిటి మాజి వైస్ ఛైర్మన్ జిల్లా నాయకులు కొండూరు శంకర్ తదితర నాయకులు ఉన్నారు.

## ముఖ్యసమన్వయ కర్తకు శుభాకాంక్షలు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 18*



బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలి బాటలో పార్టీని ముందుకు నడిపేందుకు పూర్తి కృషి చేస్తానంటున్న ఆ పార్టీ జాతీయ ముఖ్య సమన్వయకర్త(చీఫ్ నేషనల్ కోఆర్డినేటర్) గా నియమించబడిన జఆకాష్ ఆనంద్ బాటలో నడుస్తూ పూర్తి మద్దతునిస్తామని శుభాకాంక్షలు తెలిపారు బహుజన్ సమాజ్ పార్టీ జోనల్ కో ఆర్డినేటర్ కత్తుల కాన్షీరామ్.బహుజనలు ఉన్నతికి ఆకాష్ ఆనంద్ మార్గదర్శకత్వంలో ముందుకు సాగుతామని అన్నారు.

## దైవచింతనతో మానసిక ప్రశాంతత : ఎమ్మెల్యే వేముల



*కట్టంగూర్, మే 18, ప్రభాతవార్త*

ప్రతి ఒక్కరిలో దైవచింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. కట్టంగూర్ మండలంలోని ఈదులూరు గ్రామంలో నిర్వహించిన గంగాభవాని అమ్మవారి పండుగకు ఎమ్మెల్యే వీరేశం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి దైవచింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని, ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగి ఉండాలన్నారు. అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గమంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశాన్ని ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మాజీ జెడ్పిటీసి మాద యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు పరమేష్ గౌడ్, ఈదులూరు మాజీ సర్పంచ్ అయితగోని నారాయణ, మాజీ ఎంపీటీసీలు చింత వెంకట్ నర్సు, అయితగోని నరసింహ, పెద్ద ఎత్తున ముదిరాజ్ కులస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీను ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

*డిండి, మే 18, ప్రభాతవార్త*



బిఆర్ఎస్ పార్టీ డిండి పట్టణ అధ్యక్షుడు గిరమోని శ్రీను ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్ లోని కామినేని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఆదివారం శ్రీను ని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వర రావు, పున్న లింగమయ్య, రామస్వామి, గొడుగు శ్రీశైలం, లక్ష ్మయ్య, చంద్రయ్య ఉన్నారు.

## విద్యుత్ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

*కట్టంగూర్, మే 18, ప్రభాతవార్త*

విద్యుత్ కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం



ఎంతగానో కృషి చేస్తోందని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. ఆదివారం కట్టంగూర్ మండల కేంద్రంలోని ఐ.యఎన్.టి.యు.సి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండాను ఎమ్మెల్యే వీరేశం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీరేశం మాట్లాడుతూ విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేయనున్నట్లు వెల్లడించారు. విద్యుత్ సిబ్బంది విద్యుత్ వినియోగదారులకు రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సందర్భంగా సూచించారు. ఈ సందర్భంగా విద్యుత్ కార్మికులు ఎమ్మెల్యే వీరేశాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసి మాద యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు పరమేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు మాద పద్మా యాదగిరి, ఐతగోని ఝాన్సీ నరసింహ గౌడ్, కంకణాల శోభారాణి, బుచ్చాల వెంకన్న గౌడ్, మేడి విజయ్, చెరుకు శ్రీను, కానుగు శ్రీను ఐ.యన్.టి.యు.సి 327 యూనియన్ డివిజన్ కోమటిరెడ్డి సమ్మిరెడ్డి, డివిజన్ కార్యదర్శి పాండు, సబ్ డివిజన్ అధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, కార్యదర్శి సమ్మెట సైదులు, కట్టంగూర్ సెక్షన్ నాయకులు పూసోజు రవికుమార్, గోషిక ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబ సభ్యులకు పరామర్శించిన ఎమ్మెల్యే

మాడుగులపల్లి, మే 18ప్రభాత వార్త





మండలంలోని కల్వలపాలెం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు చింత కాయల వెంకటయ్య (57) గత కొద్ది రోజులుగా అనారోగ్యం తో హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మెరుగైన, చికిత్స నిమిత్తం నిమ్స్ ఆసుపత్రికి తరలిస్తుండగా మరణించినట్లు,విషయం తెలిసిన మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మా రెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, మృతుడి భౌతికకాయానికి పూల మాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చింత కాయల వెంకటయ్య మరణం తీరని లోటు అని, ఆయన మొదట సిపిఎం పార్టీలోసుదీర్ఘకాలం పనిచేసినా.. కాంగ్రెస్ పార్టీ లో చేరి పార్టీ అభివృద్ధి కి, పార్టీ గెలుపుకోసం పనిచేసిన నాయకుడు చింత కాయల వెంకటయ్య అని, ఇకపై పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని మాట్లాడారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ జెడ్పిటీసి పుల్లెం ల సైదులు, రావు యల్లా రెడ్డి, కల్వల పాలెం మాజీ సర్పంచ్ గుండపునేని సురేష్ రావు, మాజీ సర్పంచ్ గడ్డమీది సైదులు, ఆర్ సి రెడ్డి, వాంకు డోతూ యాదగిరి నాయక్, పత్తిపాటి వినయ్, సందీప్, చిట్యాల(బోరింగు ) యల్లయ్య, కేసాని రాజు, కేసాని ప్రభాకర్ రావు, తిరుగుడు సోమయ్య, కేసాని రంగా రావు తదితరులున్నారు.

## ఆపన్ను లకు అభ య హస్తం

**అదే అతని నైజం. నిరుపేదల సేవలో ఆయన స్ఫూర్తి అద్వితీయం**


త్రిపురారం. ప్రభాతవార్త:



ఉద్యోగి గా ఉన్నత స్థానాల్లో పట్టణాల్లో బిజీ గా జీవితం గడుపుతున్నప్పటికీ తమ సొంత గ్రామంలో ఎవరికీ ఎలాంటి ఆపద వచ్చినా తానున్నానంటూ ముందుండే శ్రీనివాస్ రెడ్డి పలువురికి ఆదర్శప్రాయుడు. మండలంలోని నీలాయిగూడెం గ్రామానికి చెందిన ఉమ్మడి శ్రీనివాస్ రెడ్డి జిహెచ్ఎంసి పరిధిలోని అల్వాల డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా విధులు నిర్వహిస్తూ తమకున్న సామాజిక స్పృహతో సమాజసేవ లో భాగంగా గ్రామంలో ఆపదలో ఉన్న ప్రతి వారిని కుందూరు రఘువీర్ రెడ్డి యువసేన ఆధ్వర్యంలో పలువురికి సేవలందిస్తున్నాడు. అందులో భాగంగానే గ్రామానికి చెందిన కంచి సత్తెమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆదివారం ఆమె కుటుంబ సభ్యుల్ని పరామర్శించి 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ జన్మనిచ్చిన గ్రామానికి, నన్ను అన్ని విధాల ప్రోత్సహించిన గ్రామస్తులకు రాజకీయాలకతీతంగా తన వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో వంగాల తిరుమలరెడ్డి,వేముల నాగయ్య, కుందనపల్లి సందీప్, గజ్జె ల లింగారెడ్డి, వెంకట్ రెడ్డి, లింగయ్య, వెంకన్న, రమేష్ తదితరులున్నారు.

## ఆల్ఫా పూర్వ విద్యార్థికి అ' పూర్వ గౌరవం

త్రిపురారం ప్రభాతవార్త.



మండల కేంద్రంలోని ప్రముఖ విద్యాసంస్థ ఆల్ఫా ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థి, మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామానికి పసుల మధుబాబుకు అమెరికాలో ఫార్మా కాలేజి స్పెషలైజేషన్ న్యూరో విభాగంలో గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. ఆదివారం ఆల్ఫా పాఠశాల ప్రిన్సిపాల్ ఎంఎ సలీం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ 2011 12 విద్యా సంవత్సరంలో పాఠశాలలో 10వ తరగతి విద్యనిభ్యసించి ఉన్నత విద్యాభ్యాసానికి అమెరికా వెళ్లి అక్కడి యూనివర్సిటీ ఆఫ్ లూసియానాలో పీహెచ్డీ పూర్తి చేసిన ఆయన న్యూరో సైన్స్ విభాగంలో" సెక్స్ డైమొర్ఫిక్ గ్లూట్ 2 రెగ్యులైషన్ హైపోతా లమిక్ ఆస్ట్రోసైట్స్ అండ్ ఇట్స్ ఇంప్లికేషన్స్ ఆన్ సెల్ సిగ్నలింగ్ పాత్వే స్, గ్లైకోజెన్ మెటబాలిజం అండ్ ఎనర్జీ సెన్సింగ్" అనే అంశంపై ఆచార్య కరెన్ పి బ్రి స్కీ పర్యవేక్షణలో జరిపిన పరిశోధనలు సమర్పించినందుకుగాను యూనివర్సిటీ లో జరిగిన గ్రాడ్యుయేషన్ వేడుకల్లో డాక్టరేట్ ను ప్రధానం చేసినట్లు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన పసుల సైదులు రాములమ్మ కుమారుడైన మధుబాబు చిన్నతనం నుండి చదువులో చు రుకుగా ఉంటూ ప్రత్యేక ప్రణాళికతో ఉన్నత విద్యాభ్యాసం చేసిన ఆయనకు డాక్టరేట్ రావడంపట్ల పలువురు హర్షం వ్యక్తం చేసినట్లు తెలిపారు.

# ఆఫ్ ఎక్సలెన్స్ కు విద్యార్థుల ఎంపిక పట్ల హర్షం

త్రిపురారం. ప్రభాతవార్త:

రిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఉన్నతమైన కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్ ( సి ఓ ఈ )కు మండలంలోని చెన్నాయి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన వాంకుడోత్ దుర్గాప్రసాద్, రామావత్ గౌతమ్ లు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి సైదిరెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ అత్యున్నతమైన నీట్ పరీక్షలకు శిక్షణ ఇచ్చే దమ్మాపేట్ కొత్తగూడ కళాశాలకు తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపిక కావటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలల్లోని ఉపాధ్యాయుల ప్రత్యేక పర్యవేక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనపరచడంతో పాటు మంచి మార్కులు సాధించి ఈ పరీక్షలకు ఎంపికైనట్లు తెలిపారు. అదేవిధంగా 10వ తరగతిలో మంచి మార్కులు సాధించిన సాత్వికను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆశా ఉపాధ్యాయులు సత్యనారాయణ, సైదయ్య, స్వామి, లక్ష్మి శ్రీ, మాలోత్ దశరథ నాయక్, శ్రీనివాస్, విజయలక్ష్మి శ్రీ, నరేందర్, విజయలక్ష్మి శ్రీ, ఝాన్సీ, లలిత తదితరులున్నారు.





## మిర్యాలగూడ వార్త

## బిజెపి నూతన కమిటీ ఎన్నిక

మాడుగులపల్లి, మే 18ప్రభాత వార్త



భారతీయ జనతా పార్టీ (బిజెపి) జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, ఆదేశాల మేరకు, మండల ఇన్చార్జి సజ్జల నాగిరెడ్డి సమక్షంలో, బీజేపీ మండల అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి, మండల నూతన కార్యవర్గ కమిటీ ని, ఎంపిక చేసి ప్రకటించడం జరిగిందని తెలిపారు.మండల ఉపాధ్యక్షులుగా ఉయ్యాల పాండు, చిట్లింకి మల్లేష్, నంద్యాల శ్రీను, ఆవుల చంటి, మండల ప్రధాన కార్యదర్శిగా వేముల లక్ష్మణ్,మండల కోశాధిగా ఉయ్యాల వెంకటేశ్వర్లు, లను నియమించి నట్లు మాడుగులపల్లి మండల అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి తెలిపారు.

## కామ్రేడ్ చింత కాయల వెంకటయ్యకు విప్లవ జోహార్లు



**మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగా రెడ్డి**

మాడుగులపల్లి, మే 18ప్రభాతవార్త

మండలంలోని కల్వలపాలెం గ్రామానికి చెందిన సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు, కామ్రేడ్ చింత కాయల వెంకటయ్య మృతి కి సంఘీభావం తెలిపి, అయన భౌతికగాయం పై పూలమాలవేసి, ఎర్రా జెండాను కప్పి విప్లవ జోహార్లు తెలిపిన, మిర్యాలగూడ మాజీ శాసన సభ్యులు జూలకంటి రంగా రెడ్డి. ఆయన వెంట సిపిఎం గ్రామశాఖ అధ్యక్షులు చిట్యాల ఏసోబు, రైతు సంఘం నాయకులు అశోక్ రెడ్డి,(యూటీ ఎఫ్ )నాయకులు చిట్యాల జానయ్య,చిట్యాల శ్రీను.కొమ్మన బోయిన బిక్షం, కొమ్మన బోయిన యల్లయ్య, రాచ కొండ వెంకన్న, తదితరులున్నారు.

# విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలకు ముస్తాబైన కంఠమహేశ్వర స్వామి దేవాలయం

**- ప్రాచీన శోభ ఉట్టిపడేలా రాతి కట్టడం**

**-రూ.కోటి వ్యయంతో రెండు సంవత్సరాల పాటు నిర్మాణం.**

*మఠంపల్లి. మే 18 ప్రభాతవార్త.*

మఠంపల్లి మండల కేంద్రంలోని జానపాడు వెళ్లే రహదారిలో 2000 చదరపు గజాల సువిశాల స్థలంలో ప్రాచీన శోభ ఉట్టిపడేలా గ్రానైట్ రాయితో నిర్మాణం చేసిన శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయం, విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలకు ముస్తాబైంది గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన ఈ దేవాలయం లో ఈనెల 21 బుధవారం సాయంత్రం 6



గంటలకు ఉత్సవాలు ప్రారంభమై మే నెల 25వ తేదీ వరకు ముగియనున్నాయి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలను ఘనంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు మే నెల 24వ తేదీన విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలకు రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి రానున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. దాతల సహకారంతోకోటి రూపాయలు వ్యయం తో నిర్మాణం చేసిన ఈ దేవాలయం రెండు సంవత్సరాలపాటు నిర్మాణం చేశారు సిమెంట్ ఎక్కడ వాడకుండా గ్రానైట్ రాయి తో అందమైన శిల్పాలను చెక్కి దేవాలయాన్ని అందంగా తీర్చిదిద్దారు ఆంధ్ర రాష్ట్రం ఆళ్లగడ్డ కు చెందిన శిల్పులు దేవాలయాన్ని నిర్మాణం చేసినట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు ఐదు రోజులపాటు జరగనున్న ప్రతిష్ట మహోత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరానున్నందున వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు వల్లపు దాసు మహేష్ గౌడ్ తాందారు పల్లి వెంకన్న గౌడ్ వల్లపు దాసు హనుమంతు గౌడ్ నరసయ్య గౌడ్ రవి గౌడ్ సైదులు గౌడ్ శ్రీనివాస్ గౌడ్ వెంకన్న గౌడ్ వీరస్వామి గౌడ్ తెలిపారు




## భూములు కోల్పోతున్న రైతులకు న్యాయంచేయాలి



*హుజూర్‌నగర్ రూరల్,మే18,ప్రభాతవార్త:*

హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలో ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన అగ్రికల్చర్ యూనివర్సిటీ కోసం పేదల ఆధీనంలో ఉన్న భూములను స్వాదీనం చేసుకుంటే ఆ భూములకు మార్కెట్ ధర ప్రకారం చెల్లించాలని తె వ్య కా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు.ఆదివారం మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో అగ్రికల్చర్ యూనివర్సిటీ నిర్మాణం వల్ల భూములు కోల్పోతున్న భూములను తె వ్య కా సంఘం హుజూర్‌నగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించి రైతులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూరుగడ్డ గ్రామంలో 100 ఎకరాలకు పైచిలుకు ఉన్న ప్రభుత్వ భూమిని బడుగు, బలహీన వర్గాలకు చెందిన 50 మందికి పైగా రైతులు గత 70 సంవత్సరాలుగా సాగుచేసుకొని జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. అగ్రికల్చర్ యూనివర్సిటీ పేదల ఆధీనంలో ఉన్న భూమిలో నిర్మాణం చేపట్టాలని ఇటీవల అధికారులు సర్వే చేశారని అన్నారు. ఎలాంటి ఆధారం లేని రైతుల భూములను ప్రభుత్వం తీసుకుంటే మార్కెట్ రేటు ప్రకారం రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని కోరారు. భూములు ఇచ్చిన రైతాంగానికి అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రైతులతో ప్రభుత్వం, అధికారులు చర్చించిన తర్వాతనే నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ విషయమై ప్రభుత్వం వెంటనే గ్రామసభ ఏర్పాటుచేసి ప్రజల అభిప్రాయాన్ని, రైతుల అభిప్రాయాలను తీసుకొని స్పష్టమైన లిఖితపూర్వకమైన హామీ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్య కా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోసనబోయిన హుస్సేన్, తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు మీగడ రాములు, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు ఆవుల సైదులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతికి హాజరు కావాలని ఆహ్వానం

*హుజూర్‌నగర్ రూరల్,మే18,ప్రభాతవార్త:*



హుజూర్‌నగర్ మండలం గోపాలపురం గ్రామంలోని శ్రీ అభయఆంజనేయస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొనాలని భారీ నీటి పారుదల, ప్రజాపౌరసరఫరాల శాఖల మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి ని ఐఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య కోరారు. ఆదివారం మంత్రి నివాసంలో కలిసి ఈనెల22 న నిర్వహించనున్న హనుమాన్ జయంతి లో ముఖ్యఅతిధి గా పాల్గొనాలని ఆహ్వానపత్రిక,కరపత్రాలు అందించి కోరినట్లు తెలిపారు.అలాగే గ్రామఅభివృద్ధి ,దేవాలయ అభివృద్ధి పై పలు విషయాలను చర్చించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి మండల అధ్యక్షులు మేళ్ళచెరువు ముక్కంటి ఉన్నారు.

## గురవయ్య మృతి బాధాకరం: మంత్రి ఉత్తమ్



*హుజూర్ నగర్ టౌన్, మే18, ప్రభాతవార్త :*

మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకుడు ఎరగాని గురువయ్య మరణం బాధాక రమని రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖా మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం దివంగత ఎరగాని గురవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అలాగే కుటుంబ సభ్యులను ఆయన పరామర్శిం చి ప్రగాఢ సంతాపం, సానుభూ తిని తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఎంతో రాజకీయ భవిష్యత్తు ఉన్న గురవయ్య ఆకస్మికం గా మర ణించడం తో కాంగ్రెస్ పార్టీ ఒక ముఖ్య నాయకుడ్ని కోల్పోయిం ది అని బాధను వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి అండ దం డగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, తేజావత్ సైదులు నాయక్, కంకణాల పుల్లయ్య, ఇతర కాంగ్రెస్ నేతలు పాల్గొన్నా రు.

## షూటింగ్ పోటీల్లో కూసుమంచి యువతికి రజతం

*కూసుమంచి, మే 18 (ప్రభాతవార్త) :*



షూటింగ్ పోటీల్లో కూసుమంచి మండలంకు చెందిన యువతి అద్భుతమైన ప్రతిభ కనబర్చి రజత పతకాన్ని అందుకుంది. ఎంతో మంది పోటీ పడిన ఈ రేసులో అద్భుత ప్రదర్శన ఇచ్చిన యువతి రెండవ స్థానంలో నిలిచి పతకం సాధించింది. గత డిసెంబర్ 27 నుండి జనవరి 2 వరకు ఎంతో ప్రతిష్టత్మాకంగా రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన సీఎం కప్ ఎయిర్ రైఫిల్ షూటింగ్ పోటీలలో ఖమ్మం జిల్లా, కూసుమంచి గ్రామానికి చెందిన మారియాకు 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ సీనియర్ ఉమెన్స్ విభాగంలో రజత పతకం సాధించిందని మారియా తండ్రి ఖదీర్ తెలిపారు. ఆదివారం పోటీలలో గెలుపొందిన విజేతలకు పతక ప్రధానోత్సవ కార్యక్రమం, గచ్చిబౌలి లోని సాట్స్ షూటింగ్ రేంజ్ లో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ పిస్తోల్ షూటర్, అర్జున అవార్డు గ్రహీత, ఒలింపియన్ ఇషా సింగ్ పాల్గొని విజేతలకు పతకాలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం లో షూటింగ్ రేంజ్ ఏట వెంకటేశ్వర్లు, రేంజ్ చీఫ్ కోచ్ వారణాసి సందీప్ కుమార్, తెలంగాణ రైఫిల్ అసోసియేషన్ సెక్రటరీ జె. కిరణ్, ఇషా సింగ్ తండ్రి సచిన్, క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీసూర్యదేవునికి ఘనంగా సహస్రనామ అర్చనలు

*మేళ్లచెరువు మే 18 ప్రభాతవార్త*



స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో ఆదివారం సందర్భంగా సహస్రనామ అర్చనలు, పారాయణములు, సూర్యనమస్కారములు,హా రతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో సుదర్శనం ప్రసాదాచార్యులు,మోహనకృష్ణమాచా ర్యులు,నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు,బట్టర్ శేషు,స్వర్ణ యాజివెంకటనారాయణ,వామదేవ శివాచార్య,మారేపల్లి పవవన్ కు మారాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీలతకు ఇంపాక్ట్ అవార్డుల జల్లు

*నేరేడుచర్ల మే 18 ప్రభాతవార్త*



ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులను, ఆడపిల్లల సురక్షితానికి, పలు రంగాలలో వారికి చేస్తున్న సేవలను గుర్తించి ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ నేరేడుచర్ల హరివిల్లు క్లబ్ అధ్యక్షురాలు వీరవల్లి శ్రీలత పలు అవార్డులకు ఎంపికై ఆ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు గంప నాగేశ్వరరావు చేతుల మీదుగా అందుకున్నారు,ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ అత్యుత్తమ పురస్కారమైన రీజనల్ బెస్ట్ క్లబ్ ప్రెసిడెంట్ అవార్డుతో పాటు స్పీకర్ కాంటెస్ట్ అవార్డులకు ఎంపికైంది. శ్రీలత వాసవి క్లబ్ ద్వారా విశేష రీతిలో సేవలందిస్తూనే నేరేడుచర్లలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ లో చేరి హరివిల్లు క్లబ్ ద్వారా సమాజ అభివృద్ధి కొరకు ప్రభుత్వ పాఠశాలల్లో ఎంతోమంది విద్యార్థినీ, విద్యార్థులకు చైతన్య తరగతులను నిర్వహిస్తూ ఆడపిల్లల సురక్షితం కోసం బాల సురక్ష వాలంటీర్ గా తరగతులు నిర్వహిస్తున్నారు. రీజినల్ రీజియన్ ప్రెసిడెంట్ నూనె సుదర్శన్ ప్రోత్సాహంతో ఈపీఎస్ యంగ్ మైండ్స్ టిటిడబ్ల్యూఎస్ బ్యాచ్ కి మెంటరుగా వ్యవహరిస్తున్నారు. శ్రీలత సేవలను గుర్తించిన ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ వ్యవస్థాపకులు గంపా నాగేశ్వరరావు , జేవీ శ్రీరామ్ చేతులమీదుగా రీజనల్ లెవెల్ 2025 బెస్ట్ ఇంపాక్ట్ క్లబ్ అవార్డు తో పాటు స్పీకర్ కాంటెస్ట్ అవార్డులకు ఎంపిక చేసి అవార్డులతో సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ ఇంపాక్ట్ ట్రైనర్ గా బాల సురక్ష వాలంటీర్ గా విజ్ఞానాన్ని నలుగురికి పంచుతూ పేద వర్గాల ప్రజలకు సేవలందిస్తూ సేవా రంగంలో మరిన్ని సేవలందిస్తానని పేర్కొన్నారు. ఆధునిక ప్రపంచంలో మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షి ంచారు

# వాటర్ ప్లాంట్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే బీర్ల

మోటకొండూర్ మే 18 ప్రభాతవార్త

వ్వాటర్ ప్లాంట్ ను మోటకొండూర్ ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సొంత నిధులతో మండల కేంద్రంలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్ ను ఆదివారం ప్రారంభించారు అనంతరం అఖిలపక్ష నాయకులతో రైతు వేదికలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథరాజు అధ్యక్ష తన ,ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు మండలంలో ప్రభుత్వ కార్యాల యలు నిర్మాణం చేయలనే లక్ష్యంతో ,ప్రభుత్వ స్థలం అధికారులు సర్వే చేసి రిపోర్టు



అందజే యాలని, అధికారులు ఆదేశించారు దీని ద్వారా ప్రభుత్వ కార్యాలయాలు నిర్మాణం చేయడం జరుగుతుందని తద్వారా ప్రజాలకు పాలన సజావుగా కొనసాగుతున్నరు. అనంతరం చామాపూర్ గ్రామంలో మాతమ్మ పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి గూడపాటి మధుసూదన్ రెడ్డి ,రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొంతం మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్ గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ కొమురయ్య, నాయకులు కంకల ఎలేందర్, భూమండ్ల శ్రీనివాస్, ఎం పి డి ఓ ఇందిర, సబ్ రిజిస్టర్ తాసిల్దార్ నాగ దివ్య, ఎంపీఓ చంద్రశేఖర్, మండలంలోని కాంగ్రెస్ పార్టీ, బీ ఆర్ ఎస్, బీజేపి ,టీడీపీ ,సిపిఎం సిపిఐ పార్టీ ల ,జే ఏ సీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుకను తోడేస్తున్న కాంట్రాక్టర్



### అదేమిటని ప్రశ్నించిన వారికి బెదిరింపులు

### అన్ని తెలిసి, చూస్తు పట్టించుకోని రెవెన్యూ అధికారులు.

రాజాపేట మే 18 ప్రభాతవార్త

రాజపేట మండలంలోని బేగంపేట, పొట్టిమర్రి వాగు వద్ద బ్రిడ్జిలను నిర్మిస్తున్న కాంట్రాక్టర్ కు సంబంధించిన వారు ఇసుకను తోడేస్తూ అక్రమంగా తరలిస్తున్నప్పటికీ రెవెన్యూ, పోలీసు అధికారులు పట్టించుకోవడంలేదనే ఆరోపణలు వినిపిస్తున్నవి. గత కొన్ని రోజులుగా ఈ అక్రమ ఇసుక రవాణా సాగు ఉండగా అదేమిటని ప్రశ్నిస్తూ అడుగుతున్న వారికి కాంట్రాక్టర్ల నుండి బెదిరింపులు వస్తున్నాయి. ఇట్టి విషయాన్ని పూర్తి రుజువులతో రెవెన్యూ పోలీసు అధికారులకు చూపించినప్పటికీ వారి నుండి న్యాయపరమైన స్పందన లభించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇసుక అక్రమ రవాణా విషయంలో చిన్న సంఘటనకు స్పందించిన రెవెన్యూ, పోలీసు అధికారులు ఇంత పెద్ద ఎత్తున మాఫియా తరహాలో ఇసుక దందా నడుస్తుండగా స్పందించకపోవడం పట్ల రైతులు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాబోయే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక కరువు ఏర్పడేలా బ్రిడ్జ కాంట్రాక్టర్లు వ్యవహరిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారన్నారు ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు.




## ఘనంగా హనుమాన్ భక్తుల శోభాయాత్ర

రాజాపేట, మే 18 ప్రభాతవార్త



రాజాపేట మండల కేంద్రంలో హనుమాన్ మాలాధారణ భక్తులు శనివారం రాత్రి ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. ప్రత్యేక వాహనంపై హనుమాన్ ప్రతిమను ఊరేగిస్తూ భక్తి పాటలతో, భజనలతో, నృత్యాలతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజల సంక్షేమం గ్రామ అభివృద్ధి కోసం ఈ సందర్భంగా స్వామివారిని వేడుకున్నట్లు మాలాధారణ భక్తులు చెప్పారు. పలువురు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం సందర్భంగా గ్రామంలో పూర్తిగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడంతో పాటు హనుమాన్ నామస్మరణతో మార్మోగింది.

## కొండగట్టుకు పాదయాత్రగా బయలుదేరిన భక్తులు

రాజాపేట, మే 18 ప్రభాతవార్త



రాజాపేట మండలం బసంతాపురం గ్రామం నుండి నలుగురు హనుమాన్ మాలాదారణ భక్తులు ఆదివారం పాదయాత్రగా కొండగట్టుకు బయలుదేరారు. బసంతాపురం గ్రామం చెందిన గురుస్వామి రేపాక తిరుపతి ఆధ్వర్యంలో మరో ముగ్గురు మాలాధారణ స్వాములు ఇరిటమైన కనకరాజు, గణేష్, పురుషోత్తం లు నర్సాపురం, కాల్వపల్లి గ్రామాల కు చెందినవారు కూడా బయలుదేరారు. ఈనెల 22వ, తేదీ హనుమాన్ జయంతి రోజు కొండగట్టుకు చేరే విధంగా వారి పాదయాత్ర ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు రేపాక తిరుపతి చెప్పారు. ఇప్పటికి మూడుసార్లు పాదయాత్ర గా కొండగట్టుకు బయలుదేరిన తిరుపతి 22 సార్లు హనుమాన్ మాల ధారణ చేసినట్లు చెప్పారు. మండల ప్రజల సంక్షేమం మండలం అభివృద్ధి కోసం తాను స్వామి వారిని కోరుకోనున్నట్లు చెప్పారు. పాదయాత్ర సందర్భంగా మొదటగా బసంతపురంలోని ఆలయంలో ఇరుముడి కట్టుకొని స్వామివారి నామస్మరణ చేస్తూ ఇరుముడి నెత్తిన పెట్టుకొని బయలుదేరారు. పాదయాత్ర బృందానికి పలువురు ఘన స్వాగతం పలికారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన తహసిల్దార్

తుర్కపల్లి ,మే 18 ప్రభాతవార్త



త్తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామం లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ దేశ నాయక్ ఆదివారం పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం కొనుగోలు ధాన్యాన్ని పూర్తి చేయాలని, రాంపూర్ తండా గోదాంలో దిగుమతికి సిద్ధంగా ఉన్న 23 లారీలను త్వరగా దింపి లారీలను సెంటర్ వరకు పంపించాలని అధికారులను ఆదేశించారు .ఈ కార్యక్రమంలో సెంటర్ నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు

## ధర్మన్న ఆశయ సాధనకు కృషి చేయాలి

ఆలేరు ,18 ప్రభాతవార్త



ఎక్కిరి ధర్మన్న ఆశయ సాధనకు కృషి చేయాలని ఏఐకే ఎమ్మెల్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి అన్నారు ఆదివారం ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో కామ్రేడ్ ఎక్కిరి ధర్మన్న 20 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరత్వానికి ఇరవై ఏండ్లు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రామ కమిటీ కార్యదర్శి మారుజోడు సిద్దేశ్వర్, టంగుటూరరు గ్రామ మాజీ సర్పంచ్ కట్టా సమరసింహారెడ్డి,పార్టీ, ప్రజా సంఘాల జిల్లా, డివిజన్ నాయకులు ఆర్.సీత, కల్లెపు అడివయ్య, పద్మ సుదర్శన్,గడ్డం నాగరాజు, పిన్నపు రెడ్డి రాఘవ రెడ్డి, ఇక్కిరి శ్రీనివాస్, శికిలం కుమారస్వామి,ఆర్.ఉదయ్, చిర బోయిన కొమురయ్య,కొత్తపేట వీరమల్లు, మారుజోడు కుమార్, కల్లెపు శంకర్, గడ్డం మంకయ్య,మామిడాల బాల మల్లేష్, మామిడాల ప్రవీణ్, పంజాల మురళి,నల్ల నర్సింగరావు, ఇక్కిరి బీరయ్య, ఇక్కిరి సంపత్, కుర్రి మార్కండేయ ఇక్కిరి మధు కడకంచి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల కోసం శాంతియుతంగా ఉద్యమిద్దాం

కూసుమంచి, మే 18 (ప్రభాతవార్త) :

భారతదేశ వ్యాప్తంగా గల ముస్లిం మైనార్టీల సమస్యల పరిష్కారం కోసం ముస్లిం మైనారిటీ హక్కుల సాధన కోసం, రాజ్యాంగ పరిరక్షణ వేదిక కమిటీలను దేశవ్యాప్త విస్తరణలో భాగంగా మనమంతా చేయి చేయి కలుపుతూ ముందుకు సాగుదామని రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ అన్నారు...ఆదివారం ఖమ్మం జిల్లాలోని కూసుమంచి మండల కేంద్రంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఐక్య సన్నాహక సమావేశంలో సయ్యద్ సాదిక్ ఆలీ మాట్లాడారు. (ఆర్పివీ) సంస్థలో నాయకులుగా, సభ్యులుగా వ్యవహరింపచేస్తూ భారతదేశ వ్యాప్త కమిటీలను నియమించుకుంటూ వెళ్లేందుకు సంకల్పించుకున్నామని అన్నారు. రాష్ట్రంలో త్వరిత గతిన కమిటీల నిర్మాణంతో పాటు సమీప రాష్ట్రాలలో తమ కార్యచరణ మొదలు కానుందని ఆయన అన్నారు. పాలేరు నియోజకవర్గంలో మస్జిద్ ల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ఒక్కో మజీద్ కు లక్ష రూపాయలు చెక్కులను అందించినందుకు గాను, తమ సంస్థ ఆధ్వర్యంలో కృతజ్ఞత ర్యాలీని భారీగా ఏర్పాటు చేశామని గుర్తు చేశారు.

## జనగామ ఎమ్మెల్యేను కలిసిన నాయకులు



రాజపేట మే 18 ప్రభాతవా ర్త

రాజపేట మండల టిఆర్ఎస్ నాయకులు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ని కలిశారు. ఆయన స్వగృహంలో కలిసి పుష్పగుచ్చం అందజేసి సత్కరించారు. రాజపేట పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెడిద వీరేశం, మండల ఉపాధ్యక్షులు, ఎస్సీ సెల్ నియోజకవర్గ నాయకులు ఎర్రగోగుల జశ్వంత్ తదితరులు మర్యాద పూర్వకంగా కలిసిన వారిలో ఉన్నారు.

## మేధా ప్రవేశ పరీక్షల్లో సాయి మేఘన ఎంపిక

రాజాపేట, మే 18 ప్రభాతవా ర్త

రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన గొట్టిపాముల



సాయి మేఘన ఎస్ఎస్సి ఫలితాల్లో జిల్లాలో ద్వితీయ ర్యాంకు సాధించి మేధా ప్రవేశ పరీక్షల్లో అర్హత పొందింది. ఆదివారం మేఘన తల్లిదండ్రులు గొట్టిపాముల శ్రీనివాస్ శ్రీలత లు కూతురుతో సంతోషం పంచుకొని మిఠాయి అందజేశారు. మేధా ట్రస్ట్ వారు ఇటీవల నిర్వహించిన ప్రవేశ పరీక్షల్లో జిల్లా నుండి సాయి మేఘన ఎంపిక అయినట్లు చెప్పారు. దీంతో ఇంటర్మీడియట్ పూర్తిగా చదివించేందుకు మేఘనను దత్తత తీసుకున్నారు. హయత్ నగర్ లోని బాలికల క్షేత్ర జూనియర్ కాలేజీ లో మేధా ట్రస్ట్ వారు మేఘనను ఈనెల 21వ తేదీలోగా చేరాలని ధృవీకరణ పత్రం అందజేశారు. మేఘనను అభినందిస్తూ ప్రశంసా పత్రం అందజేశారు. ఇంటర్మీడియట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిస్తే తిరిగి ఉన్నత చదువుల కోసం కూడా మేధా ట్రస్ట్ వారు మేఘనను దత్తత తీసుకొనున్నట్లు చెప్పారు. మేధా ప్రవేశ పరీక్షల్లో మేఘన ఎంపిక కావడం పట్ల రఘునాథపురం గ్రామం తో పాటు మండలంలోని పలువురు అభినందనలు తెలిపారు. తండ్రి శ్రీనివాస్ కులవృత్తి నేత పని చేసుకుంటూ, తల్లి శ్రీలత బీడీ కార్మికురాలు ఇద్దరూ కుటుంబ పోషణ కోసం నిత్యం శ్రమిస్తూ కూతురి చదువు కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం పట్ల పేద కుటుంబంలో సరస్వతీపుత్రురాలు మట్టిలో మాణిక్యంలా బయటపడిందని, మేధా ట్రస్ట్ వారి ప్రోత్సహం అభినందనీయమన్నారు.

# హనుమజ్జయంతి వేడుకలు ప్రారంభం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ రోడ్డులో గల అతి పురాతనమైన శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో ఆదివారం కలశ స్థాపనతో శ్రీ హనుమ జయంతి పంచాహ్నిక ఉత్సవములు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు ధరూరి రామానుజాచార్యులు, ధరూరి శ్రీధరా చార్యులు శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పంచామృత అభిషేకం నిర్వహించారు. హనుమ జయంతి వేడుకలు పురస్కరించుకొని మొదటి రోజు కలశ స్థాపన, అఖండ దీపారాధన, పుణ్యాహవాచనం, కంకణా ధారణ కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కొత్త ఆంజనేయులు మాట్లాడుతూ శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఐదు రోజులపాటు హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈ నెల 19 సోమవారం సుందరహోమం, 108 కలశములతో అష్టోత్తర శతఘటాభిషేకం, అర్చనలు, వేద పండితులు ఫణి కుమారాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 20 మంగళవారం లక్ష మల్లె పుష్పార్చన ఈనెల 21 బుధవారం లక్ష నాగవల్లి దళార్చన( తమలపాకులతో) ఈనెల 22 గురువారం హనుమ జయంతి సందర్భంగా తెల్లవారుజామున మూడు గంటల నుండి 108 పర్యాయములు హనుమాన్



చాలీసా పారాయణం, స్వామివారికి నిత్య ఆరాధన, ప్రత్యేక సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకం, నాగవల్లి దళార్చన, వెండి తమలపాకులతో అర్చన,స్వామికి ప్రత్యేక అలంకరణ నిర్వహించి పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించబడుననీ తెలిపారు. తదుపరి ఆగగింపు మంగళా శాసనం, తీర్థప్రసాద వినియోగంతో పాటు భక్తులందరికీ అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి ఎం.పి లక్ష్మణరావు, అర్చకులు దరూరి పవన్ కుమార చార్యులు దరూరి కార్తీకా చార్యులు దరురి శ్రీనాథచార్యులు భక్తులు వెంపటి సురేష్ పబ్బా ప్రకాష్ పబ్బా రామమూర్తి, పురం నాగరాజు దేవేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట వార్త

## ఘనంగా దాయం ఝాన్సీ రెడ్డి జన్మదిన వేడుకలు

తుంగతుర్తి. మే 18. ప్రభాతవార్త,



పార్టీ నాయకురాలు, దాయం రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాయంఝాన్సీ రాజిరెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారంఘనంగా నిర్వహించారు.తన పుట్టినరోజు సందర్భంగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే సామేల్ ఝాన్సీ రెడ్డి కి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ పులుగుజ్జ యాకయ్య, వెంపటి మాజీ ఉప సర్పంచ్ భాషబోయిన వెంకన్న, ఎనగందుల మల్లేష్ నేత, కొండగడుపుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

సిపిఎం హైదరాబాద్ నగర మాజీ కార్యదర్శి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిపిఎం మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు, సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ రఘు పాల్ మృతి సిపిఎం పార్టీకి తీరని లోటని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,కొలిశెట్టి యాదగిరిరావులు అన్నారు. లంగ్ క్యాన్సర్ తో బాధపడుతున్న ఆయన అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఆదివారం కామ్రేడ్ రఘుపాల్ చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యాలయంలో పూలమాలవేసి జోహార్లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన చిన్నతనం నుండి తండ్రి అనుభవించిన అజ్ఞాత జీవితంలోనే గడిపాడని అన్నారు.కామ్రేడ్ సుందరయ్య లీలమ్మ ఆదర్శ దంపతుల చేతుల్లో బాల్యం గడిపి పోరాట బాట పట్టాడని అన్నారు. ఉన్నత విద్యావంతుడైన ఆయన తన తండ్రి కి విప్లవోద్యమంలో చేదోడుగా వాదోడుగా ఉన్నారని అన్నారు. వెటర్నరీ హాస్పిటల్ డాక్టర్ గా ఉద్యోగ అవకాశం వచ్చినా విప్లవోద్యమంలో జీవించాలనే తలంపుతో ఉద్యోగాన్ని వదులుకొని విప్లవోద్యంలోకి వచ్చాడని తెలిపారు.కామ్రేడ్ రఘుపాల్ సిపిఎం పార్టీ హైదరాబాదు మహనగర కార్యదర్శిగా పనిచేసి పార్టీని, కార్మిక ఉద్యమాన్ని నిర్మించడానీ అన్నారు. హైదరాబాదు కేంద్రంలో ఉంటూ పార్టీ ఉద్యమాలలో పాల్గొంటూ,తన అనుభవాలను పార్టీ ఉద్యమాలకు జోడిస్తూ చివరి వరకు ఆదర్శ నాయకునిగా నిలిచిన ఆదర్శ కమ్యూనిస్టు నాయకుడు



అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కార్మికుల సమస్యలపై లేక పోరాటాలు నిర్వహించాడని అన్నారు. తన వృద్ధాప్యంలో కూడా పార్టీ, ప్రజాసంఘాలను నిర్మించే పనిలో ఆల్ ఇండియన్ సాలిడారిటీ ఆర్గనైజేషన్ రాష్ట్ర నాయకుడిగా పనిచేస్తున్నాడని తెలిపారు. గత నాలుగు మాసాలుగా లంగ్స్ క్యాన్సర్ తో అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడని అన్నారు. రఘు పాలు జీవితం కమ్యూనిస్టు పార్టీ నాయకులకు, ఉద్యమకారులకు ఆదర్శవంతమని తెలిపారు. ఆయన మృతి సిపిఎం పార్టీకి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్ జయ నరసింహారావు వీరబోయిన రవి తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పూర్వ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

తుంగతుర్తి, మే 18, ప్రభాతవార్త,

సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో గతంలో చదువుకున్న మరియు ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు ఉపాధి కల్పనే లక్ష్యంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ కే. సంధ్యారాణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణసాంఘిక సంక్షేమ గురుకుల సంస్థ కార్యదర్శి అలుగు వర్షిని ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఉన్నతి ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు ఉచిత నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. పదవ తరగతి,ఇంటర్, ఐటిఐ, డిగ్రీ పూర్తిచేసిన, ప్రస్తుతం ఫైనల్ ఇయర్ చదువుతున్న 18 నుండి 25 సంవత్సరాల లోపు విద్యార్థులు అర్హులు అన్నారు. ఇట్టి శిక్షణకు హాజరయ్యే విద్యార్థులు ఈనెల 19 వరకు తుంగతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో రిజిస్ట్రేషన్ చేసుకొని అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## జిల్లా బాల్ భవన్ లో ఉచిత డెంటల్ క్యాంప్

సూర్యాపేట టౌన్, మే 18, ప్రభాతవార్త:

స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జిల్లా బాల్ భవన్ వేసవి శిక్షణ శిబిరానికి హాజరయ్యే బాల బాలికలకు దాదాపు 300 ల మందికి ఇండియన్ డెంటల్ అసోసియేషన్ సూర్యాపేట అధ్యక్షుడు డాక్టర్ దినేష్ కుమార్, సెక్రటరీ అరుణ్ కుమార్, డాక్టర్ మహేష్ , డాక్టర్ చందన పాల్గొని దంత పరీక్షలు నిర్వహించి టూత్ బ్రష్,టూత్ పేస్ట్ ను ఉచితంగా అందించారు.అనంతరం డాక్టర్ దినేష్ మాట్లాడుతూ పిల్లలంతా ఉదయం మరియు రాత్రి పడుకునే ముందు బ్రష్ చేయాలని, మూడు నుండి ఆరు నెలల లోపే బ్రష్ ని మారుస్తూ ఉండాలని, ఏదైనా ఆహారం తిన్న వెంటనే నీటితో పుక్కిలించాలని, బ్రష్ చేసేటప్పుడు సర్కులర్ గా దంతాలు తోమాలని, జంక్ ఫుడ్ కి దూరంగా ఉండాలని, మంచి ఆహారపు అలవాట్లు ఉంటేనే ఆరోగ్యం ఉంటుందని తదితర అంశాలు పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమం అనంతరం జిల్లా బాల్ భవన్ సూపరింటెండెంట్ బండి రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ పేరెంట్స్ కి అవగాహన లేక, వీలుపడక,పేదరికం కారణంగా కూడా ఏడాదికి ఒక్కసారి కూడా దంత



పరీక్షలు చేయించడం లేదని,అందువల్ల పిల్లల్లో దంత సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని,వేసవిలో పలు ప్రాంతాల నుండి క్యాంప్ కి విచ్చేసే బాల బాలికలకు బాల్ భవన్ తరుపున దంత పరీక్షలు నిర్వహించి,దంత సంరక్షణ అవగాహన కల్పిస్తున్నామని,ఇందుకు సహకరించిన ఐ డి ఎ డాక్టర్లకు కృతజ్ఞతలు తెలిపి ఘనంగా శాలువాతో సన్మానించారు,ఈ కార్యక్రమంలో బాల్ భవన్ సిబ్బంది దాసరి ఎల్లయ్య, సత్యనారాయణ సింగ్, ఉమా, అనిల్, సాయి, వీరయ్య మరియు పేరెంట్స్ పాల్గొన్నారు.

## పార్టీ కోసం పరితపించే నాయకుడు నాగం సుధాకర్ రెడ్డికే మళ్ళీ మండల అధ్యక్ష పదవిని ఇవ్వాలి

నూతనకల్..మే18 ప్రభాతవార్త..



మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగం సుధాకర్ రెడ్డి కే మరోసారి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని ఇవ్వాలని మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నల్లెడ తిరుమల్ రెడ్డి అధిష్టానాన్ని,జిల్లా సీనీ యర్ నాయకులను కోరారు. ఆదివారం మండల పరిధిలోని దిర్శనపల్లిలో విలేకరులతో మాటా్లడుతూ గత ప్రభుత్వంలో ఉన్న స్థానిక ప్రజా ప్రతినిధులు ఎన్నో అక్రమ కేసులు పెట్టినా వాటిని సైతం తట్టుకొని పార్టీ కోసం పనిచేసి,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరిని ఏకం చేసి ముందుకు సాగిన, నిరంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కలిసి పనిచేసేలా స్ఫూర్తిని నింపుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా పార్టీ కోసం పనిచేసిన నిజాయితీగల అనర్హలైన నాయకుడు నాగం సుధాకర్ రెడ్డి అని,అలాంటి నాయకత్వ లక్షణాలు కలిగిన వ్యక్తియే పార్టీ అభివృద్ధికి కృషి చేయగలడని, కావున మరొకసారి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని పార్టీ కోసం పరితపించే నాగం సుధాకర్ రెడ్డికే ఇవ్వాలని పార్టీ అధిష్టానాన్ని, జిల్లా సీనియర్ నాయకులను తిరుమల్ రెడ్డి కోరారు.

# భక్తి శ్రద్ధలతో సుదర్శన నారసింహ హోమం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం నందు ఆదివారం శ్రీ సుదర్శన నారసింహ సహిత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి హోమంనీ అర్చకులు ముడుంబై రఘువరన్ ఆచార్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ ఇష్టకామ్యార్థ సిద్ధి కోసం ఆలయంలో ప్రతి నెల మూడవ ఆదివారం హోమం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేస్తాం అని తెలిపారు.సూర్యాపేట జిల్లాలో పురాతన ఆలయాలలో ఉత్తర ముఖం కలిగిలిన ఏకైక మహిమాన్విత క్షేత్రం శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం అని అన్నారు.భక్తుల ఇతీ బాధల నివారణకు ఇక్కడ పదకొండు ప్రదక్షిణలు చేసి స్వామి వారికి ముడుపు కడతారు

అన్నారు.ఆలయంలో జరిగే విశేష పూజా కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించి తరించలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఉమ్మెంతల హరిప్రసాద్, చైర్మెన్ గుకంటి రాజబాబు,భక్తులు ముడుంబై సారిక, అంకం భిక్షం మల్లీశ్వరి,మెరెడ్డి సువర్ణ,గవ్వ విజయ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# చౌటుప్పల్ మార్కెట్ యార్డును ఆదర్శంగా అభివృద్ధి చేస్తాం

### ఎంఎంసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య

*చౌటుప్పల్, మే 18 ప్రభాతవార్త*

చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డును రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దనున్నామని మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డు సాదారణ సమావేశం ఉబ్బు వెంకటయ్య అధ్యక్షతన మార్కెట్ యార్డులోని సమావేశ మందిరంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, జిల్లా మంత్రుల సహకారంతో మార్కెట్ యార్డును అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేయడం జరుగుతుంన్నారు. ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నామన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డులో రైతుల అవసరాల కోసం 40 వేల లీటర్ల వాటర్ ట్యాంకు నిర్మాణం, సిసి రోడ్లు, మార్కెట్ యార్డు నందు పత్తి కొనుగోలు కేంద్రం, రైతుల శ్రేయస్సు కోసం రైతు బజార్ ఏర్పాటు చేయాలని కమిటీ ఏకగ్రీవంగా తీర్మాణించింది. ఈ సమావేశంలో ఎంఎంసి వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కార్యదర్శి వి.రవీందర్‌రెడ్డి, వెల్మినేడు సింగల్‌విండో చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి,



ఎంఎఓ ముత్యాల నాగరాజు, డైరెక్టర్లు బోయ వెంకట్, కరంటోతు శంకర్ నాయక్, ఢిల్లీ చంద్రకళ, చప్పిడి సంజీవరెడ్డి, కాటెపల్లి నవీన్‌గౌడ్, మహ్మద్ గౌస్‌ఖాన్, చిమ్మల వెంకట్‌రెడ్డి, పబ్బు శ్రీకాంత్‌గౌడ్, మర్రి రాజిరెడ్డి, సుర్వి వెంకట్, దాచెపల్లి విజయ్‌కుమార్, గజ్జెల కృష్ణమూర్తి, మార్కెట్ సిబ్బంది తదితరులున్నారు.

## ఆపరేషన్ సిందూర్ లో పాల్గొన్న సైనికునికి స్వాగతం

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



ఆపరేషన్ సింధూర్ లో పాల్గొని స్వగ్రామం విచ్చేసిన వీర సైనికుడు అంతటి అనిల్ కుమార్ గౌడ్ కు ఇల్లంతకుంట గ్రామస్తులు ఆదివారం ఘన స్వాగతం పలికారు.ముందుగా అనిల్ కుమార్ గౌడ్ ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఆపరేషన్ సింధూర్ గురుంచి అయన మాటల్లో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తీవ్రవాదాన్ని అణిచివేయడానికి మన ప్రభుత్వం జరిపిన ఈ ఆపరేషన్ సింధూర్ లో పాల్గొని ధైర్య సాహసాలు చూపిన మన భారత సేనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి లు ఒగ్గు నర్సయ్య యాదవ్,కొయ్యడ భాస్కర్, ఎండి నయన్,ఉప్పల్ అమరేందర్, ముంజ భాస్కర్, మేకల మల్లేశం,బండారు రాజు,మామిడి తిరుపతి, గైని కిరణ్,అంతటి రమేష్, అంతటి శ్రీనివాస్,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జవహర్ లాల్ తండాలో మొలకేత్తుతున్న సన్నవడ్లు

*వీర్నపల్లి ప్రభాత వార్త:*

మండలంలోని జవహర్ లాల్ నాయక్ తండా గ్రామంలో గత నెల రోజులుగా సన్నవడ్లు కొనుగోలు కేంద్రంలోనే తుకం వేసిన సంచులు ఉన్నాయని వాటిని తీసుకు వెళ్ళడానికి లారీలు రావడం లేదని గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, తుకం వేసిన సంచులు గత రెండు రోజులుగా కురిసిన వర్షానికి సంచులు చిరిగి ధాన్యం మొలకేత్తుతున్నాయని రైతులు తెలియజేశారు ఇప్పటికైనా ఐకెపి సెంటర్ నిర్వాహకులు,సి సి, సి ఏ, వి ఓ ఏ ఏ పి ఎం,సంబంధిత అధికారులు స్పందించి మిల్లార్లతో, లారీల యజమానులతో మాట్లాడి రైతులకు నష్టం జరగకుండా చూడాలని జవహర్ లాల్ నాయక్ తండా గ్రామ రైతులు కోరుతున్నారు కార్యక్రమంలో రైతులు భూక్య రాందాస్, భూక్య రాజాం, అజ్మీరా నవీన్, బన్నాజీ, హేమాజీ, హమాలీ కూలీలు ఉన్నారు



## పాసుపుస్తకాలు జారీ చేయాలి

*భువనగిరి రూరల్ మే 18 ప్రభాతవార్త*



:భువనగిరి మండలం హన్మాపురం గ్రామంలోని సర్వేనెంబర్ 87లని 15 ఎకరాల 12 గుంటల ప్రభుత్వ భూమిని సేద్యం చేసుకుంటున్న దళిత కుటుంబాలకు వెంటనే పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం హన్మామాపురం గ్రామంలోని సర్వేనెంబర్ 87లో సేద్యం చేసుకుంటున్న ప్రభుత్వ భూములను రైతులతో కలిసి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ గత 70, 80 సంవత్సరాలుగా దళితులు ప్రభుత్వ భూమిని సేద్యం చేసుకొని బతుకు తున్నారని, నాటినుండి నేటి వరకు అనేకమార్లు ప్రభుత్వానికి పట్టా సర్టిఫికెట్ల కోసం దరఖాస్తులు పెట్టుకొని ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ పట్టా సర్టిఫికెట్లు ఇవ్వలేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలోజియంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ్మా, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, రైతులు రాజు, మూడుగుల బాల్ నర్సింహ, బండారి ఉప్పలయ్య, సింగారం బిక్షపతి, మూడుగుల ఉప్పలయ్య, సింగారం జహంగీర్ , మూడుగుల పరమేష్ , బండారి ప్రభాకర్ , మూడుగుల మహేష్ , మూడడుగుల లింగం తదితరులు పాల్గొన్నారు.

## పుస్తె మట్టెల పంపిణి

*గంభీరావుపేట, ప్రభాతవార్త*



:గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన పాడి రైతు జంగం రాజు బాలమణి ల కుమార్తె శివాని వివాహానికి ఆదివారం పుస్తె మట్టెలు పంపిణీ చేశారు. కరీంనగర్ పాల డైరీ ఆధ్వర్యంలో పెళ్లికూతురుకి పుస్తె మట్టెలు అందించారు. కార్యక్రవ ంలో నర్మాల పాలకేంద్రం చెర్మన్ జంగం స్వామి యాదవ్, సభ్యులు కిషన్ ప్రకాష్, శ్రీహరి, లింగం, శ్రీను, నర్సింలు, ఆంజనేయులు, గోపాల్, శంకరయ్య, ప్రకాష్ రావు లతోపాటు పలువురు పాల్గొన్నారు.




## ఈ నేల 22 న జరిగే హిందూ ఏక్త యాత్రను విజవంతం చెయాలి!

### మండల అధ్యక్షులు మాలోత్ లక్పతి నాయక్.,

*వీర్నపల్లి ప్రభాత వార్త:*



వీర్నపల్లి మండల కేంద్రంలో ఆదివారం రోజు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ లక్పతి నాయక్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఇట్టి సమావేశంలో తేది 22 52025 గురువారం రోజు కరీంనగర్ ఎంపీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లో చేపట్టిన "హిందూ !!ఏక్తాయాత్ర" కు వీర్నపల్లి మండలం నుండి కార్యకర్తలు మండలంలోని సమస్త హిందూ బందావులు భారీ ఎత్తున తరలి వెళ్లాలని వీర్నపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల ఇంచార్జ్ గూడూరి భాస్కర్ పిలుపునివ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు. ఉపాధ్యక్షులు లాకావత్ రాజు. మండల మాజీ ఎస్టీ మోర్చా అధ్యక్షులు మాలోత్ ప్రకాష్ నాయక్.బానోతు శ్రీనివాస్. కంచర్ల రవి.నక్క సత్యం.భూక్యా గజన్.అజ్మీర తిరుపతి.బానోత్ పెద్దరాజు తదితరులు పాల్గొన్నారు

## వైద్యుల సమస్యల పట్ల ముందుండాలి

*మెట్ పల్లి,ప్రభాతవార్త:*

పట్టణానికి చెందిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు,ఇండియన్ మెడికల్ అసోసియేషన్,సవరణలు,రాష్ట్ర స్థానిక శాఖల ధ్రువీకరణ జాతీయ కమిటీ సభ్యుడిగా ఎన్నికైన డాక్టర్ గంగసాగర్ వైద్యుల సమస్యల పరిష్కారానికి ముందుండాలని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు.జాతీయ స్థాయిలో గంగసాగర్ నియామకం అయిన సందర్భంగా పట్టణంలో వారి స్వగృహానికి ఎమ్మెల్యే సంజయ్ ఆదివారం వెళ్లి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మొరపు తేజ,ఆకుల ప్రవీణ్,అంగడి పురుషోత్తం,రాజేందర్,శ్రీనివాస్,శ్యామ్,రవి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాల ఉత్సవం

*మెట్ పల్లి,ప్రభాతవార*

_:మండలంలోని వెల్లుల్ల గ్రామంలో రైతు కుటుంబాల ఆధ్వర్యంలో ఆదివారం నల్ల పోచమ్మ బోనాల ఉత్సవం నిర్వహించారు.ఈసందర్భంగా పోచమ్మ దేవాలయానికి బోనాలతో,యాటపిల్లలతో గ్రామంలో ఊరేగింపుగా డబ్బు చప్పుల్లతో ఘనంగా బోనాల పండగ నిర్వహించారు. అలాగే రాబోయే సీజన్లో ప్రజలు అనారోగ్యం పాలు కాకుండా, ఆరోగ్యంగా ఉంచాలని, గ్రామం ని చల్లగా చూడాలని,ప్రజలందరి ఆరోగ్యం చల్లగా ఉండాలని వేపకొమ్మలతో పసుపు కుంకుమలతో అమ్మవారికి పూజల కార్యక్రమంతో పాటు,బోనాలు నైవేద్యంతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.ఈకార్యక్రమంలో గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*నూతనకల్..మే18 ప్రభాత వార్త.*



.మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్య నభ్యసించిన (1999 2000 బ్యాచ్) విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తుకు బంగారు పునాదులు వేసిన ఉపాధ్యాయులను ఘనంగా శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్,పూర్వ కరస్పాండెంట్ బొక్క వీరారెడ్డి,నాటి ఉపాధ్యాయులు మండలి సోమిరెడ్డి,మంజుష, రేపాక లింగయ్య,ఉపేందర్, విజయ,నిర్మల, విద్యార్థులు చంద్రశేఖర్ రెడ్డి, భవాని, కార్తిక, శోభ, సంధ్య, కృష్ణ, అనంతల శ్రీనివాస్, బద్దం ప్రశాంత్ రెడ్డి, చూడి విజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాయితీపై జిలుగు అందుబాటులో కలదు

*అడ్డగూడూరు, మే 18 ప్రభాత వార్త:*

రైతులకు 50 శాతం రాయితీపై జిలుగు విత్తనాలు అడ్డగూడూరు పీఏసీఎస్, చౌళ్లరామారం ఏఆర్ఎస్ కె, నందు అందుబాటులో కలవనివ్యవసాయ అధికారి పాండురంగ చారి ఆదివారం తెలిపారు. జిలుగు విత్తనాలు పొందుటకు రైతు యొక్క పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ లు వ్యవసాయ కార్యాలయంలో సమర్పించి రసీదు పొంది సంబంధిత సెంటర్లో విత్తనాలు పొందాలని రైతులకు సూచించారు. అదేవిధంగా వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## నిందితులు బయట తిరుగుతున్న పోలీసులకు పట్టదా

*మిర్యాలగూడ. మే 18 ప్రభాతవార్త:*



దళిత యువతి ధర్మవరపు మల్లేశ్వరి ఆత్మహత్య కు కారకులైన నిందితులు బయట తిరుగుతున్నప్పటికీ పోలీసులు వారిని అరెస్టు చేయకపోవడం లోని ఆంతర్యం ఏమిటని దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు ప్రశ్నించారు. ఆదివారం స్థానికంగా ప్రముఖ సామాజికవేత్త జాడీ రాజు, ఎస్సీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాదుగుల శ్రీనివాస్, బిఎల్ఎఫ్ నాయకులు వస్కుల మట్టయ్య, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి లు విలేకరులతో మాట్లాడుతూ గత నెల 14న సాగర్ నియోజకవర్గం నిడమనూరు మండలంలోని బొక్కమం తలపాడు గ్రామానికి చెందిన దళిత యువతి ధర్మవరపు మల్లేశ్వరి ని అగ్రకులానికి చెందిన జానారెడ్డి ఆరేళ్లుగా ప్రేమ పేరుతో వంచించి పెళ్లి చేసుకోమనడంతో ఆమెను కులం పేరుతో దూషించి అవమానపరచడమే కాకుండా మరో యువతిని పెళ్ళాడి మోసం చేసి ఆమె ఆత్మహత్యకు కారకుడైన నిందితుడిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. తనతో పాటు అతనికి సహకరించిన వారిని తక్షణమే అరెస్టు చేయడంతో పాటు బాధితురాలు కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా తో పాటు, మూడెకరాల భూమి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిందితుల అరెస్టుపై పోలీసుల అనుభవిస్తున్న నిరక్ష్య వైఖరిని నిరసిస్తూ దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. వారి వెంట ఎమ్మార్పీఎస్ నాయకులు మచ్చ ఏడుకొండలు, సంద్ర నాగరాజు, మడుపు శ్రీనివాస్, జయరాజు,పోతుగంటి కాశీ, సాగర్, జనార్ధన్ తదితరులున్నారు.

## వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

*సూర్యాపేట టౌన్, మే 18, ప్రభాతవార్త:*




వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని తెలంగాణ వడ్డెర మేలుకొలుపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ట్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన తెలంగాణ వడ్డెర మేలుకొలుపు సంఘం వ్యవస్థాపక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.వడ్డెర కులస్తులను కేవలం ఓటర్ల గానే చూస్తున్నారని తమకు కూడా చట్టసభల్లో తగిన ప్రాధాన్యత ఇచ్చి అన్ని రంగాలలో ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేలా ప్రోత్సాహాన్ని అందించాలని అన్నారు.విద్యా ఉద్యోగ అవకాశాలలో తగిన ప్రాధాన్యత కల్పించాలన్నారు. ఎస్టీ కుల జాబితాలో ఉన్న తమను బిసిఏ లో చేర్చారని చెప్పారు.అన్ని రంగాలలో వెనుకబడిన తమను తిరిగి ఎస్టి కుల జాబితాలో చేర్చాలని కోరారు.ఎంతో కష్టజీవులమైన తమకు ప్రభుత్వ కాంట్రాక్ట్ పనుల్లో తగిన ప్రాధాన్యత ఇచ్చి ఆదుకోవాలని అన్నారు.ఆధునిక యంత్రాల రాకతో తమ జీవన స్థితిగతులపై ప్రభావం పడిందని అన్నారు.గుట్టలు, క్వారీలలో పని చేసే వడ్డెర కులస్తులు ఏదైనా ప్రమాదానికి గురైతే ఉచిత వైద్యం అందించాలని, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని కోరారు. వడ్డెర కులస్తులందరూ ఏకమై తమ హక్కుల సాధనకై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుండి సంఘాన్ని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రూపని రాజా, ఉపాధ్యక్షులు ఓర్సు రాజు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఓర్సు అంజయ్య, వడ్డెర సేవాసమితి జాతీయ అధ్యక్షులు చల్లా పుల్లారావు, ఆంధ్రప్రదేశ్ వడ్డెర కార్మిక సంఘ రాష్ట్ర అధ్యక్షులు బండారు బ్రహ్మయ్య, రాష్ట్ర కమిటీ సలహాదారు ఆలకుంట్ల ఉపేందర్, రాష్ట్ర కోశాధికారి గోగుల మహేష్, సోషల్ మీడియా ఇంచార్జ్ శివరాత్రి గోపి, రాష్ట్ర యూత్ అధ్యక్షులు వరికుప్పల నవీన్, ఉపాధ్యక్షులు కొడదల గోపి, నాయకులు కొడదల మధు, తమ్మిశెట్టి రాజేష్,కుంచం విజయ్ కుమార్, కొడదల రాజు, గొలుసుల మహేష్, కుంచం ఉప్పలయ్య, రూపని వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలు.గ్రామదేవతల పండగలు

*మిర్యాలగూడ. మే 18 ప్రభాతవార్త:*

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలలో ప్రధానమైన గ్రామ దేవతల పండుగలు ప్రజల సౌఖ్యాన్ని కోరుతూ వాటిని ప్రతిబింబించేలా నిర్వహించుకోవడం అభినందనీయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలం కల్లేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న గిరిజనుల ఆరాధ్య దైవం బంగారు మైసమ్మ తల్లి జాతర మహోత్సవం లో భాగంగా ఆదివారం నిర్వహించిన అమ్మవారి ఊరేగింపు కార్యక్రమములో ఆయన పాల్గొన్నారు. అంతకుముందు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణన్ అమిత్ మాలేపాటి, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి రాజశేఖర్ రాజుతో కలిసి మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాతో పాటు, పరిసర జిల్లాలోని పలు ప్రాంతాల్లో భక్తుల కొంగుబంగారమై కోరికలు తీర్చే కల్లేపల్లి మైసమ్మ కృషి చేస్తానన్నారు. ఆయనకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ ద్రసునాయక్, దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్య నిర్వహణ అధికారి కొండారెడ్డి , ఆలయ ధర్మకర్తలు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## వేసవి ఉచిత శిక్షణ శిబిరాలకు దాతలు సేవలు అభినందనీయం:



*మిర్యాలగూడ. మే 18 ప్రభాతవార్త :*

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ప్రస్తుత వేసవిలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకొని పిల్లల శారీరక మానసిక ఆరోగ్యం మెరుగుపడేందుకు దాతలు అందిస్తున్న సేవలు అభినందనీయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ )అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బిఎల్ఆర్ బ్రదర్స్ సారథ్యంలో ఎన్ వి ఆర్ యూత్ చే నిర్వహిస్తున్న వేసవి క్యాంపు ఉచిత వాలీబాల్ కోచింగ్ సెంటర్లో క్రీడాకారులకు టీ షర్ట్ పంపిణీ చేసి వారికి పౌష్టిక విలువలతో కూడిన పోషకాహారాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వినూత్నంగా ఎంపిక చేసిన కేంద్రాలలో ఇలాంటి వేసవి ఉచిత శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసి పిల్లల అభివృద్ధిలో కనుగుణంగా ఉన్న క్రీడలతో పాటు స్పోకెన్ ఇంగ్లీష్, కుట్లు, అల్లికలు తదితర విభాగా లలో శిక్షణ ఇవ్వటం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి. అశోక్. నాగరాజు. మనోహర్. అశోక చారి. మాజీ కౌన్సిలర్లు రావూరి రవి నాయక్. ముదిరెడ్డి నర్సిరెడ్డి. 25 వ వార్డు ఇన్చార్జి గోదాల జానకిరామ్ రెడ్డి. నాగు నాయక్. పిడి కన్నెబోయిన వెంకటేశ్వర యాదవ్. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గూడపూరి లక్ష ్మణ్. కుర్ర శ్రీకాంత్. మేడ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సేవా దృక్పథం అలవర్చుకోవాలి

*మిర్యాలగూడ. మే 18 ప్రభాతవార్త*



వైద్య సాయంకోసం ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగులకు డాక్టర్లు ేస వా దృక్ప థంతో వైద్య సేవలు అందించాలని మిర్యాలగూడ ఎమ్మెలే ్య బత్తుల లక్ష్మా రెడ్డి కోరారు. ఆదివారం డ్యూటీ వై ద్యులతో ప్రత్యేక సమావేశం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పారిశ్రామిక ంగా విస్తరించిన నియోజకవర్గంలో కార్మికులు పేదలు పెద్ద సంఖ్యలో ఉన్నారని, అనారోగ్యసమస్యతో ఏరియా ఆసుపత్రికి వస్తుంటారని వారికి నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. విధుల్లో అలసత్వం వహించకుండా పరిశుభ్రత పాటించాలన్నారు. అనంతరం రోగుల వార ్డులు సందర్శించి సమస్యలు వసతులు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ నాయకులు బీ ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

## ప్రశాంతంగా రేషన్ దుకాణాల డీలర్ల పరీ తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ అమిత్

*మిర్యాలగూడ, మే 18 ప్రభాతవార్త*

మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలో ఖాళీ ఉన్న 30 ప్రజా పంపిణీ వ్యవస్థ చౌక ధర దుకాణాలకు డీలర్లను ఎంపిక చేసేందుకు గాను ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ కేఎన్ఎం డిగ్రీ కళాశాలలో పరీక్ష నిర్వహించారు. పరీక్ష ఉదయం 11 గంటల నుండి 1: 30గంటల వరకు ప్రశాంతంగా జరిగిందని అధికారులు పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా ఇంచార్జ అదనపు కలెక్టర్మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్పర్యవేక్షణలో పరీక్ష పకడ్బందీ ఏర్పాట్లు నడుమ నిర్వహించారు.30 దుకాణాలకు 336 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 305 మంది అభ్యర్థులు పరీక్ష హాజరు కాగా 31 మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హాజరయినట్లు అధికారులు తెలిపారు. ఉదయం 11 గంటలకు పరీక్ష జరగనుండగా సమయానికి అరగంట,10 నిమిషాల ముందే పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు. ప్రతి అభ్యర్థిని తనిఖీ చేసి పరీక్ష కేంద్రం గదిలోకి పంపించారు. పరీక్ష కేంద్రం వద్ద వైద్య ఆరోగ్య శాఖ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ఏర్పాటు చేశారు. అభ్యర్థుల మొబైల్ భద్రపరిచేందుకు మరో సెంటర్ ఏర్పాటు చేశారు.తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో పరీక్ష రాసే అవకాశం కల్పించారు,సబ్ కలెక్టర్ కార్యాలయ డిఏఓ శ్రీనివాస్ శర్మ, మిర్యాలగూడ. మాడుగుల పల్లి తాసిల్దార్లు సంతోష్ కిరణ్, సురేష్, డిప్యూటీ తహసిల్దార్లు రజినీకాంత్, ఎండీ జావేద్, సీనియర్ అసిస్టెంట్ ఎండీ.మతిన్ ఆర్ఐలు ఠాగూర్ రామకృష్ణ, సత్యనారాయణ, వన్ టౌన్ ఏఎస్ఐ భిక్షం సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ శ్రద్ధతో రూ.84 కోట్ల నిధులతో రోడ్ల అభివృద్ధి

## - మేళ్లచెరువు మండల రోడ్లకు మహర్దశ

**మేళ్లచెరువు మే 18 ప్రభాతవార్త**

రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్ తమ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో సుమారు రూ.84 కోట్ల నిధులతో మేళ్లచెరువు మండల రోడ్లన్నీ అభి వృద్ధి చెందుతున్నాయి. మేళ్లచెరువు మండలం అన్ని గ్రామాల రోడ్లకు మహర్ధశ వచ్చింది. రామాపురం నుంచి నేషనల్ హైవే రామాపురం క్రాస్ రోడ్డు వరకు రూ.20 కోట్ల నిధులతో డబల్ రోడ్డు పనులు నాణ్యవంతంగా అద్భుతంగా పూం ర్తయ్యాయి. మండలకేంద్రమైన మేళ్ల చెరువులో ప్రధాన రహద ారి(కోదాడ రోడ్డు) రూ.3 కో ట్లతో విస్తరణ పనులు పూర్తయ్యాయి. మేళ్లచెరువు




నుంచి చౌటపల్లి వరకు రూ.10 కోట్లతో, రామాపురం నుంచి రేవూరు, చింతలపాలెం రోడ్డుకు రూ.20 కోట్లతో,మేళ్లచెరువు నుంచి చింతలపాలెం రోడ్డు రూ.10 కోట్లతో రోడ్ల విస్తరణ అభివృద్ధి పనులు నాణ్యవంతంగా ముమ్మరంగా సాగుతున్నాయి. మేళ్లచెరువు నుంచి కోదాడప్రధాన రహదారిపై కందిబండ సమీపాన భారీ వర్షాలకు కూలిపోయిన రెండు పెద ్ద బ్రిడ్జిల నిర్మాణ పనులకు రూ.6 కోట్ల 90 లక్షలు నిధులు మంజూ రయ్యాయి.కందిబండ నుంచి రామాపురం రోడ్డుకు డిఎంఎఫ్‌టి నిధులు రూ.కోటి 50 లక్షలతో రోడ్డు పనులు నాణ్యవంతంగా పూర్తయ్యాయి. ప్రధాన రహదారి నుంచి మంగలికుంట తండా రోడ్డుకు రూ.1 కోటి 34 లక్షల డిఎంఎఫ్‌టి నిధులతో రోడ్డు పనులు సాగుతున్నాయి. రాగాపురం నుంచి జగ్గుతండా, రేవూరు రోడ్డుకు రూ.2 కోట్ల30 లక్షల డిఎంఎఫ్‌టి నిధులతో పనులు సా గుతు న్నాయి. కందిబ ండ నుంచి వేపల సిం గారం రోడ్డుకు రూ.2 కోట్ల 31 లక్షలు పిఆర్‌ఆర్ నిధులు మం జూర య్యాయి. త్వరలో పనులు ప్రారంభం కానున్నాయి. మేళ్లచెరువు, వెంకటరామాపురం, ఎర్రగ ట్టుతండా, వేపలమాదారం, వెల్లట ూరు, హేమ్లతండా, జగ్గుతండా, దుబ్బతండ, క ప ్పలకుంటతండా, మంగలికుంటతండా, కందిబండ, నల్లబండగూడెం, రేవూరు, రావ ూపురం, యతిరాజపురంతండా, రావ ూంజనేయతండా గ్రామాలలో రూ.4 కోట్ల 50 లక్షల ఉపాధి హామీ నిధులతో పుర వీధులకు సిమెంట్ రోడ్డు పనులు పూరి ్త కావడంతో పుర వీధులన్నీ సౌకర్యవంతంగా ఉన్నాయి. ఇంకా పురవీధుల సిమెం ట్ రోడ్లకు మరియు మురికి కాలువల నిర్మాణములకు మేళ్లచెరువుకు రూ.1 కోటి 20 లక్షలు, కందిబండకు రూ.45 లక్షలు, రామాపురంకు రూ.35 లక్షలు, నల్ల బండగూడెంకు రూ.15 లక్షలు పిఆర్‌ఆర్ ఎస్‌ఆర్‌పి నిధులు మంజూరయ్యాయి. పనులు ప్రారంభ దశలో ఉనా ్నయి. మండలంలోని అన్ని గ్రామాల రోడ్ల అభివృద్ధి కి, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గత 30 సంవత్సరాల నుంచి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. మండలంలోని అన్ని గ్రామాలను అన్ని వి ధాలుగా అభివృద్ధి చేస్తున్న ఉత్తమ్‌ను మండల ప్రజలంతా అభినందిస్తున్నారు, ఆశీర్వదిస్తున్నారు...

# డ్రైనేజీ వ్యవస్థ మెరుగు పర్చేం దుకు ప్రత్యేక ప్రణాళిక

**మిర్యాలగూడ. మే 18 ప్రభాతవార్త:**

మిర్యాలగూడ పట్టణ పరిసర ఆవాస కాలనీలోని ప్రధానమైన డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపరిచేందుకు ప్రత్యేకమైన ప్రణాళికతో కార్యచరణ చేపట్టినట్టు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) అన్నారు. పట్టణ మున్సిపల్ పరిధిలోని గత కొన్నేళ్లుగా పాలకులకు అధికారులకు పట్టని హనుమాన్ పేట, రెడ్డి కాలనీ, ముత్తి రెడ్డి కుంట, తహా సిల్దార్ కార్యాలయం వెనుక భాగం, సుందర్ నగర్, రామ టాకీస్ వెనుక వైపు నుండి చెరువు వరకు ఉన్న పెద్ద డ్రైనేజీ కాలువలను ఎవరు పట్టించుకోకపోవడంతో పూర్తిగా వ్యర్థాలతో నిండిపోయిన డ్రైనేజీ కాలువను ఆదివారం ఆయన ప్రత్యక్షంగా పరిశీలించి వాటి వల్ల ఎదురవుతున్న కొన్ని సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. వెంటనే మున్సిపల్ అధికారులకు ఆయా ప్రాంతాల్లో వ్యర్థాలతో నిండిపోయిన డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపరచాలని ఆదేశించారు. వాటి నిర్వాహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఆయన వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల



వేణుగోపాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు కొమ్ము శీను, ముదిరెడ్డి నర్సిరెడ్డి, రవి నాయక్, ఆయా వార్డుల పార్టీ ఇన్చార్జిలు అబ్దుల్లా, గోదాల జానకి రామ్ రెడ్డి, ఆడోత్ అశోక్, యూత్ కాంగ్రెస్ నాయకుడు నాగు నాయక్ కోటి బ్రదర్స్ తదితరులు న్నారు.

# చివరి వరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

## జెసి వీరారెడ్డి

**చౌటుప్పల్, మే 18 ప్రభాతవార్త**

రైతులు పండించిన వరి ధాన్యంను చివరి గింజ వరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా రెవిన్యూ అ అదనపు కలెక్టర్ డి.వీరారెడ్డి అన్నారు. చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆదివారం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. వరి ధాన్యం రాసులను పరిశీలించారు. రైతులకు కొనుగోలు కేంద్రంలో అందిస్తున్న సౌకర్యాలు, కాంటాల పనితీరు, లిఫ్టింగ్ తదితర వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు చేసిన ధాన్యంను వెంటనే కేటాయించిన మిల్లర్లకు తరలించాలని, కాంటాలను మరింత వేగవంతం చేయాలని నిర్వాహకులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, తహశీల్దార్ హరిక్రిష్ణ, ఎఎంసి వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మార్కెట్ కార్యదర్శి వి.రవీందర్‌రెడ్డి, మండల వ్యవసాయ శాఖ అధికారి ముత్యాల నాగరాజు, సింగిల్‌విండో సిఈఓ వై.రమేష్, డైరెక్టర్లు పబ్బు శ్రీకాంత్, ఎండి.గౌస్, బోయ వెంకట్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పబ్బు రాజుగౌడ్, మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, మొగుదాల రమేష్‌గౌడ్, మల్కాపురం నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.




# మూడు నెలల బియ్యం ఒకేసారిరేషన్ షాపుల్లో

## కిక్షేత్రస్థాయిలోని అధికారులకు మోఖిక ఆదేశాలు

**భువనగిరి ,మే 18 ప్రభాతవార్త.**

: మే నెల రేషన్ బియ్యం పంపిణీ ముగియడంతో జూన్ నెలకి సంబంధించిన రేషన్ కోటాతో పాటు అదనంగా మరో రెండు నెలలకు సంబంధించిన రేషన్ కోటా బియ్యం రేషన్ షాపులోకి దిగుమతు చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.. రాబోయే మూడు నెలలకుసంబంధించిన బియ్యం కోటా ను కేటాయించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ అయినట్లు విశ్వసినీయంగా తెలిసింది. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. అందుకు సంబంధించిన బియ్యం కోటాలను ఎఫ్ ఐసీలో నిల్వలను చూసుకోవాలని రాష్ట్ర ఉన్నతాధికారుల సైతం క్షేత్రస్థాయిలోని అధికారులను మోఖికంగా ఆదేశించినట్లు తెలుస్తుంది . ఇట్టికే మే నెల సరకుల పంపిణీప్రక్రియ ముగిసింది. జూన్,జులై, ఆగస్టుకు సంబంధించికోటా కూడా ఈ నెలలోనే ఇచ్చేందుకు సంబంధిత అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఏదైనా పరిస్థితుల్లో పాకిస్థాన్తో యుద్ధం వస్తే ప్రలకు ఇబ్బంది కావొద్దనే ఉద్దేశంతో ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,17,323 రేషన్ కార్డు ఉండగా అందుకని 44 83. 77 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం ప్రతినెల రేషన్ కార్డు లబ్ధిదారులకు పంపిణీ జరగాల్సి ఉంది . ఈ లెక్కన జూన్, జులై ,ఆగస్టు మాసాలకు సంబంధించిన రేషన్ కోటాను రేషన్ షాపులకు దిగుమతి చేసేలా సంబంధిత అధికారులకు మోఖిక ఆదేశాలు వెళ్లాయి. అదే సూర్యాపేట జిల్లాలో మూడు లక్షల 24 వేల ఎనిమిది వందల పంతొమ్మిది రేషన్ కార్డులు ఉండగా అందుకు 61 83. 73 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం రేషన్ కార్డు లబ్ధిదారులకు పంపిణీ జరుగుతుంది .అదే నల్గొండ జిల్లాలో 4,74,681 రేషన్ కార్డు లు ఉండగా 93 33.073 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం ప్రతినెల రేషన్ కార్డు లబ్ధిదారులకు పంపిణీ జరగాల్సి ఉంది . యాదాద్రి భువనగిరి జిల్లాలో 515 రేషన్ దుకాణాలు ఉన్నాయి. ఈ ఏడాదిఏప్రిల్ నుంచి రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ జరుగుతుంది . ఉమ్మడి జిల్లా పరిధిలోని యాదాద్రి భువనగిరి ,సూర్యాపేట, నల్గొండ జిల్లాపరిధిలోని రేషన్ షాపులకు ప్రతినెల సుమారుగా 20 వేలకు పైచిలుక మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం లబ్ధిదారులకు పంపిణీ జరుగుతుంది. ఇదే తరహాలో మూడు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యం రేషన్ షాపులకు దిగుమతి చేయాలంటే సుమారుగా 60 వేలకు పై చిలుక మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం గోదాముల్లో నిలువఉండాల్సి ఉంది. ఇందుకు సంబంధించిన రేషన్ నిలువలు సరిపోకపోతే పజ్కిల్లాల నుంచి తెప్పించేందుకుఏర్పాట్లు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో పలుచోట్ల రేషన్ దుకాణాలు ఇరుకుగాఉన్నాయి. ఒకేసారి పెద్ద మొత్తంలోసంచులు వస్తే నిల్వ చేసేందుకుఇబ్బందవుతుంది. ఇందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని డీలర్లకు అధికారులు సూచిస్తున్నారు. ఇదిలా ఉండగా ఏప్రిల్ ఒకటి నుంచి రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ జరుగుతుండడంతో మార్చి నెలలో లబ్ధిదారులకు పంపిణీ చేయగా మిగిలిన దొడ్డిబియ్యం యాదాద్రి భువనగిరి జిల్లాలో సుమారుగా 960 మెట్రిక్ టన్నుల బియ్యం రేషన్ షాపుల్లోనే నిల్వలు ఉన్నాయి .దీంతో రేషన్ డీలర్లు ఒకేసారి మూడు నెలల కోటాకు సంబంధించిన రేషన్ బస్తాలు దిగుమతి చేసుకోవాలంటే అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది.

# ధాన్యం దిగుమతిలో జాప్యం చేయొద్దు

**ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)**

మిల్లర్లు ధాన్యం దిగుమతి జాప్యం చేయకుండా వెంటనే ధాన్యం అన్ లోడింగ్ వెంటనే చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు సూచించారు. ఆదివారం చివ్వేంల మండలం వల్లభపురం లోని జగన్ మాత రైస్ ఇండస్ట్రీస్, బిబిగూడెం శివదుర్గ రైస్ ఇండస్ట్రీస్ సూర్యాపేట మండలం బాలెంల లోని వజ్ర రైస్ ఇండస్ట్రీస్ లను జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మిల్లర్లు ఎక్కువ మంది హమాలీలను నియమించుకొని ధాన్యం వెంటనే దిగుమతి చేసుకొని లారీలను ధాన్యం కొనుగోలు కేంద్రాలకి పంపాలని మిలర్ల యజమాన్యాన్ని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో సివిల్ సప్లై డిటి రాజశేఖర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

